بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadr.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 9

సంచిక : 49

వార్షిక చందా 600/-రూ॥

05 డిసంబర్ 2024 క్రీ, శ. 05 ఫతహ 1403 హి, శ.

02 జమాదిఉస్సాని 1446 హి,ఖ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لَا یَبۡعَثُ اللّٰہُ مَنۡ یَّمُوۡتُ ؕ بَلٰی وَعۡدًا عَلَیۡہِ حَقًّا وَّ لٰکِنَّ اَکۡثَرَ النَّاسِ لَا یَعۡلَمُوۡنَ ۝

﴿سورہ النحل: آیت ۳۹﴾

అనువాదం: “మరణించిన వారిని అల్లాహ్ మరెన్నడు లేపడు ” అని వారు గట్టిగా అల్లాహ్ ప్రమాణములు చేశారు. కాదేందుకు?. అతడు తప్పనిసరి పూర్తి చేయు వాగ్దానమిది. కాని పలువురు ఎరుగరు. (నహల్: 39)

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హాందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**మానవ స్వభావంలోని ఏ గుణం కూడ చెడ్డది కాదు. కేవలం ఆయా గుణాలను తప్పుగా లేదా మితిమీరిన స్థాయిలో ఉపయోగించడమే చెడుగుణం అనబడుతుంది.**

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

“మానవుని శక్తి సామర్థ్యములపై ధర్మము ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది? అనే అంశంను గూర్చి ఇంజీల్‌లో ఎలాంటి సమాధానం మనకు కనిపించదు. ఎందుకనగా ఇంజీల్ వివేకవంతమైన మార్గముల నుండి దూరముగా ఉన్నది. కాని ఖుర్ఆన్ షరీఫ్ ఎంతో స్పష్టముగా, పదే పదే ఈ సమస్యలకు పరిష్కారంను చూపుతుంది. అనగా మానవ స్వాభావిక గుణగణాలను పరివర్తింప జేయడం ధర్మము యొక్క ముఖ్యోద్ధేశం కాదు. మరియు గొర్రెను మేకగా చేసిచూపడం అంతకన్న కాదు. ‘ వాస్తవానికి మానవ స్వభావంలో ఉన్నటు వంటి శక్తి సామర్థ్యములు, నైపుణ్యాలను వాటిని వాటి వాటి అవసరాలకు అనుగుణముగా, సమయస్ఫూర్తితో వినియోగించుటకు మార్గదర్శం చేయడమే ధర్మము యొక్క ముఖ్యోద్ధేశము. అంతేగాని ఒకరి స్వాభావిక శక్తిని మార్చునట్టి శక్తి ధర్మమునకు లేదు. హాఁ ఆయా శక్తులను వాటి వాటి సమయస్ఫూర్తితో, అవసరాలకు అనుగుణముగా వినియోగించడం కోసం దిశానిర్ధేశం చేస్తుంది. అదే విధముగా కేవలం ఒకే ఒక సుగుణంపై ఒత్తిడిని పెంచకుండా ఉదా॥ క్షమించడం, కరుణించడం అన్ని రకాల శక్తులను వినియోగించుకొను విధానాలను నేర్పిస్తుంది. అంతేగాని కేవలం కరిణించుము, మన్నించుము అని బోధించకుండా అవసరాల దృష్ట్యా ఆయా గుణగణాలను వినియోగిచండి అని తెల్పుతుంది. ముఖ్యోద్ధేశము సంస్కరించడం, ఉత్తమముగా తీర్చిదిద్దడం. ఈ లక్ష్యము ఏ విధముగా పూర్తి గావించబడుతుందో ఆయా విధానాలను అనుసరించుటకు ప్రయత్నించవలెను. మరల ఇలా తెలిపారు. కరుణా, క్షమా గుణాలపైనే ఒత్తిడిని పెంచకూడదు. నిజానికి అన్ని రకాల శక్తులను వినియోగించాలని సూచిస్తుంది. “ ఎందుకనగా మానవ స్వభావంలోని ఏ గుణం కూడ చెడ్డది కాదు. కేవలం ఆయా గుణాలను తప్పుగా లేదా మితిమీరిన స్థాయిలో ఉపయోగించడమే చెడుగుణం అనబడుతుంది. కావున ఏ వ్యక్తి కూడ స్వాభావికశక్తి సామర్థ్యముల పరంగా చెడ్డవాడు కాడు. కాని ఆయా గుణాలను తప్పుద్రోవలో వినియోగించడం వలన చెడ్డవాడిగా, ద్వేశించదగిన వాడిగా పేర్కొనబడుతాడు. ”

(సిరాజొద్దీన్ ఈసాయికే చార్ సవాలోఁకే జవాబ్, రుహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 340-341)

**పరిపూర్ణత అంటే ఇక్కడ అధ్యాయాల అవతరణ ఒక్కటే కాదు, మనస్సుతత్వాన్ని పరిపూర్ణం చేయడం, మనస్సును పవిత్రంగా మార్చడం. అనగా అనాగరికుల నుండి మానవులుగా,ఆ తరువాత మేధావులుగా, గుణవంతులుగా, ఆ తరువాత దైవజనులుగా తీర్చిదిద్ధింది. మనస్సును పవిత్రం చేసి, మనస్సు యొక్క సామాజిక, సాంప్రదాయ ఉన్నత స్థాయిలను అధిష్టింప జేసింది.**

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు కాల ఆవశ్యకత ఒక నిదర్శనమైతే ప్రతిఫలము మాత్రము **అల్ యౌమ అక్‌మల్‌తూ లకుం**లో పేర్కొనడం జరిగింది. ఒక విధముగా చూసినచో ఇది ప్రవక్తుత్వ భాగమునకు రెండవ ప్రతిఫలము. పరిపూర్ణత అంటే ఇక్కడ అధ్యాయాల అవతరణ ఒక్కటే కాదు, మనస్సుతత్వాన్ని పరిపూర్ణం చేయడం, మనస్సును పవిత్రంగా మార్చడం. అనగా అనాగరికుల నుండి మానవులుగా,ఆ తరువాత మేధావులుగా, గుణవంతులుగా, ఆ తరువాత దైవజనులుగా తీర్చిదిద్ధింది. మనస్సును పవిత్రం చేసి, మనస్సు యొక్క సామాజిక, సాంప్రదాయ ఉన్నత స్థాయిలను అధిష్టింప జేసింది. మరలఅదే విధముగా దైవ గ్రంథాన్ని కూడ పరిపూర్ణం మరియు సంపూర్ణంగా చేయడం జరిగింది. ఎంతగా అనగా ఖుర్ఆన్‌లో పేర్కొనబడని సత్యం, నిదర్శనము లేనేలేదు. నేను అగ్నిహోత్రితో పదే పదే మాట్లాడాను. ‘ఖుర్ఆన్ కరీంలో లేని ఏదేని సత్య నిదర్శనాన్ని చూపించుము అని కోరాను. కాని అతడు చూపించలేక పోయాడు. అదే విధముగా ఒకానొక కాలంలో నేను బైబిల్‌ను అధ్యాయణం చేసి చూశాను. క్రైస్తవులు ఏయే ఏయే అంశాలను చూసి గర్విస్తుంటారో ఆయా అంశాల సత్యములన్నియు పరిపూర్ణముగా ఎంతో వివరణాత్మకముగా ఖుర్ఆన్ మజీద్‌లో పేర్కొనబడడం జరిగింది. కాని విచారం ఏమిటంటే ముసల్మానులు ఆయా అంశాలవైపు దృష్టినే సారించడం లేదు. వారు ఖుర్ఆన్ షరీఫ్‌ను శ్రద్ధతోనే పారయణం చేయడం లేదు. వారి హృధయాలలో ఖుర్ఆన్ పట్ల ఎలాంటి గౌరవం, ప్రాముఖ్యత లేనేలేవు. లేనిచో ఇది ఎంతటి గర్వించదగిన అంశం అనగా దీనికి సాటి మరే మతాలలో కూడ మనకు కనిపించదు.

మొత్తానికి **అల్‌యౌమ అక్‌మల్‌తు లకుం దీనుకుం** (మాయిదా:4) అనే సూక్తి రెండు విశిష్టతలను కల్గియున్నది. ఒకటి మిమ్ములను పవిత్రులుగా తీర్చిదిద్దడం జరిగింది. రెండవది ఈ గ్రంథాన్ని పరిపూర్ణం చేయడమైనది.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్‌హు గారు ఈ విధముగా ఉల్లేఖించారు. నేను దైవమార్గంలో ఒక బాటసారికి ఒక గుర్రాన్ని ఇచ్చాను. ఆ గుర్రమును తీసుకున్న వ్యక్తి దానిని సరిగ్గా చూసుకోలేకపోయాడు. కావున నేను అతని నుండి ఆ గుర్రాన్ని కొనుగోలు చేయాలను కున్నాను. పైగా అతడు దానిని తక్కువ ధరకు విక్రయిస్తాడు అని భావించాను. కావున ఈ విషయంను గూర్చి నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగాను. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. “ అతడు నీకు ఒక దిర్హమునకు విక్రయించినా కూడ నీవు దానిని కొనుగోలు చేయకుము. ఎందుకనగా తానుగా దానం చేసి, తిరిగి తీసుకున్న వ్యక్తి తను కక్కిన పదార్ధాలను మరల తిన్నటు వంటి కుక్కను పోలినవాడవుతాడు.”

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉబైదుల్లాహ్ బిన్ ఉబై మలైకా ఇలా ఉల్లేఖించారు. ఇబ్నే జదాన్ యొక్క స్వతంత్ర్యము పొందిన బానిస సుహైబ్ కుమారులు రెండు పడక గదులు మరియు ఒక భవనం తమదని ప్రకటించారు. అందుకు కారణం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వాటిని సుహైబ్‌కు ఇచ్చారు. అందుకు మర్వాన్ “ ఇట్టి విషయమై మీ వద్ద ఏదైనా సాక్ష్యం ఉన్నదా?” అని అడిగారు. అందుకు సుహైబ్ కుమారులు “(హజ్రత్ అబ్దుల్లాహ్) ఇబ్నే ఉమర్ రజి సాక్ష్యం ” అని సమాధానం ఇచ్చారు. మర్వాన్ హజ్రత్ అబ్దుల్లాహ్‌ను పిలిపించారు. హజ్రత్ అబ్దుల్లాహ్ రజి “నిశ్చయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సుహైబ్‌కు రెండు పడక గదులు మరియు ఒక భవనాన్ని ఇచ్చారు ” అని సాక్ష్యం చెప్పారు. కావున మర్వాన్ గారు హజ్రత్ అబ్దుల్లాహ్ రజి గారి సాక్ష్యం కారణముగా సుహైబ్ కుమారుల పక్షంలో తీర్పునిచ్చారు.

**ఈ సంచికలో...**

**(1) 12 జులై 2024 నాటి జుమా ప్రసంగం ........ పేజి 2లో.**

**(2) 19 జులై 2024 నాటి జుమా ప్రసంగం ...... పేజి 7లో.**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఈ రోజు బనూ ముస్తలిఖ్ యుద్ధమును గూర్చి ప్రస్తావించుతాను. దీనికి ముగైసీ యుద్ధం అని మరొక పేరు కూడ గలదు. ఈ యుద్ధం ఎప్పుడు జరిగింది? అనే విషయంలో రచయిలకు బేధాభిప్రాయాలు ఉన్నాయి. అల్లామా ఇబ్నే ఇస్‌హాఖ్, తబ్రీ, మరియు ఇబ్నే హష్షామ్ లు ఈ బనూ ముస్తలిఖ్ యుద్ధం హిజ్రి 6వ సంవత్సరం షఅ్‌బాన్ మాసంలో జరిగినట్లుగా పేర్కొన్నారు.

వాస్తవానికి ఈ యుద్ధం ఖుజాఅ తెగకు చెందిన ఒక ఉపశాఖ అయినా బనూ ముస్తలిఖ్‌తో జరిగింది కావున ఈ యుద్ధానికి బనూ ముస్తలిఖ్ అని పేరు పడింది. ఈ తేగవారు ముగైసిఅ అనే పేరు గల బావి ఉన్న చోట జీవిస్తున్నందున ఈ యుద్ధానికి ముగైసిఅ యుద్ధం అని మరొక పేరు పడింది. ఈ ముగైసిఅ ప్రాంతం మదీనా నుండి సుమారు 160 మైళ్ళ దూరంలో ఉన్నది.

హుజూర్ (స) హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజిను మదీనాకు ఉపనాయకుడిగా నియమించారు. ఇబ్నే హష్షామ్ హజ్రత్ అబూజర్ ఘిఫ్ఫారీ రజిను నియమించినట్లుగా పేర్కొన్నారు. అదే విధముగా హజ్రత్ నమైలహ్ బిన్ అబ్దుల్లాహ్ రజి పేరును కూడ పేర్కొన్నారు. మొత్తానికి ఈ సైన్యం బయలు దేరింది. ఇస్లామీయ సైన్యంలో 700ల మంది ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 5వ సంవత్సరం, షఅ్‌బాన్ 2వ తేదిన మదీనా మునవ్వరా నుండి బయలుదేరినారు. ఇస్లామీయ సైన్యంను తీసుకోని ముస్తలిఖ్ తెగవైపు బయలుదేరినారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు చూపు మరియు జాగ్రత చర్యల వలన వారికి లాభము కంటే నష్టం కనిపించసాగింది. అందుకే వారు చాలా ఆందోళనకు గురైనారు. అంతేగాకా వారికి సహాయం అందించుటకు అక్కడ ప్రోగైన ఇతర తెగల వారు కూడ దేవుని దయ వలన ఎంతగా భయభ్రాంతులకు గురైనారనగా వారు తమ సహాయంను వదిలివేసి అక్కడి నుండి తమ తమ ఇళ్ళకు వెనుదిరిగి చూడకుండా పారిపోయారు.

ఈ యుద్ధంనులో ముసల్మానుల నినాదనంను గూర్చి ఇబ్నే హష్షామ్ ఇలా వ్రాసారు. ముస్తలిఖ్ యుద్ధంలో ముసల్మానుల నినాదం యా మన్‌సూరు అమిత్ అమిత్ అయి ఉండెను. అర్థమేమనగా, ఓ సహాయంను పొందువ్యక్తి, చంపివేయుము, చంపివేయుము. ఈ నినాదంను ఎంచుకోవడానికి గల కారణమేమనగా, ముసల్మానులు మరియు అవిశ్వాసుల మధ్య పోలికలు ఉండకుండా చూడడం, మరియు రాత్రివేళలో కూడ ముసల్మానులు ఒకరు మరొకరిని సులువుగా గుర్తు పట్టడం కోసం.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పరిస్థితిని చూసిన తరువాత హుజూర్ (స) యుద్ధం ప్రారంభించండి అని అనుచరును ఆదేశించారు. కొంత సమయం వరకు ఇరుపక్షాల మధ్య భీకరముగా బాణాల యుద్ధం జరిగింది. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడి చేయమని అనుచరులను ఆదేశించారు. అలా అకస్మిక దాడి వలన అవిశ్వాసులు మైదానంలో నిలబడలేక పోయారు.

మొత్తానికి ఈ రోజులలో అహ్మదీయులు ఎక్కువగా దరూద్ షరీఫ్‌ను పఠించుట వైపు మరియు ముసల్మానులు ఏకం కావడం కోసం ప్రత్యేకముగా దుఆలు చేయాలని సూచిస్తున్నాను. తమ తమ స్థితిగతులను కూడ చక్కదిద్దుకోవలెను. అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని పెంచుకోవడానికి కూడ మనం ప్రత్యేకమైన శ్రద్ధను ఏర్పర్చుకోవాలి. అల్లాహ్ తాలా అందరికి ఇందుకు అనుగ్రహాన్ని అందించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 12 జులై 2024, ( 12 వఫా 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈ రోజు బనూ ముస్తలిఖ్ యుద్ధమును గూర్చి ప్రస్తావించుతాను. దీనికి ముగైసీ యుద్ధం అని మరొక పేరు కూడ గలదు. ఈ యుద్ధం ఎప్పుడు జరిగింది? అనే విషయంలో రచయిలకు బేధాభిప్రాయాలు ఉన్నాయి. అల్లామా ఇబ్నే ఇస్‌హాఖ్, తబ్రీ, మరియు ఇబ్నే హష్షామ్ లు ఈ బనూ ముస్తలిఖ్ యుద్ధం హిజ్రి 6వ సంవత్సరం షఅ్‌బాన్ మాసంలో జరిగినట్లుగా పేర్కొన్నారు.

**(సీరతున్న బవియ్యతు ఇబ్నే ఇస్‌హాఖ్ పేజి 439, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ ) (సీరతున్నబ వియ్యతు లి ఇబ్నే హష్షామ్, సేజి 669-670, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (తారీఖే తిబ్రీ, సంపుటి 2, పేజి 109, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

మరికొందరు రచయితలు ఈ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరంలో జరిగినట్లుగా పేర్కొన్నారు. **(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 2, పేజి 48, దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)(కితాబుల్ ముఘాజీ లిల్ వఖ్ది, సంపుటి 1, పేజి 341, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004)**

సహీ బుఖారిలో మూసా బిన్ ఉఖ్బా ఉల్లేఖించిన కథనములో బనూ ముస్తలిఖ్ యుద్ధం హిజ్రి 4వ సంవత్సరంలో జరిగినట్లుగా పేర్కొనడం జరిగింది. కాని బుఖారి విశ్లేషకులు అల్లామా ఇబ్నే హజర్ ఉస్ఖలానీ గారు "ఇది లిఖిత పూర్వక తప్పిదమై ఉంటుంది, వారు హిజ్రి 5వ సంవత్సరం అని వ్రాయాలనుకున్నారు, కాని పొరపాటున హిజ్రి 4వ సంవత్సరం అని వ్రాసారు" అని పేర్కొన్నారు.

**(ఫతహుల్ బారి సంపుటి 7, పేజి 430, కితాబుల్ మఘాజీ మక్తబతుల్ స్సలఫీయా)**

ఈ యుద్ధంను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ గారు కూడ తమ పరిశోధనాత్మకమైన అంశాలను లిఖించారు. వారు కూడ " బనూ ముస్తలిఖ్ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరం షఅ్‌బాన్ మాసంలో జరిగినది" అని పేర్కొన్నారు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి . ఎం.ఏ పేజి 557)**

వాస్తవానికి ఈ యుద్ధం ఖుజాఅ తెగకు చెందిన ఒక ఉపశాఖ అయినా బనూ ముస్తలిఖ్‌తో జరిగింది కావున ఈ యుద్ధానికి బనూ ముస్తలిఖ్ అని పేరు పడింది. ఈ తేగవారు ముగైసిఅ అనే పేరు గల బావి ఉన్న చోట జీవిస్తున్నందున ఈ యుద్ధానికి ముగైసిఅ యుద్ధం అని మరొక పేరు పడింది. ఈ ముగైసిఅ ప్రాంతం మదీనా నుండి సుమారు 160 మైళ్ళ దూరంలో ఉన్నది.

**(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 2, పేజి 48, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ఉర్దు లుఘత్, పేజి 773, మర్‌హలా పదం భావంలో)**

ఈ బనూ ముస్తలిఖ్ తెగవారు ఖురైష్‌ల మిత్రపక్షకులు. వారందరు మక్కా నగరానికి క్రిందివైపు ఉన్నటు వంటి హబ్షి అనే పేరుగల పర్వతము సమీపంలో ఏకమై " మనమందరం ఐక్యమత్యంగా ఖురైష్‌లతో కలిసి ఉంటాము " అని ప్రమాణం చేశారు. అందువలన వారిని అహాబీష్ అని కూడ పిలుస్తారు. ఆ ఒప్పందం ప్రకారంగానే బనూ ముస్తలిఖ్ తెగవారు ఉహద్ యుద్ధంలో ఖురైష్‌లతో పాటు సైన్యంలో పాల్గొన్నారు. **(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 297, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

ఈ యుద్ధానికి గల మరొక కారణమేమనగా, ముస్తలిఖ్ తెగవారు ఇస్లాం పట్ల గల శత్రుత్వంలో హద్దులు దాటిపోవడమే గాకుండా, రోజు రోజుకు శత్రుత్వాన్ని తీవ్రతరం చేసుకోసాగారు. వారికి అవిశ్వాసులైన ఖురైష్‌ల పూర్తి సహాయ సహకారాలు అందుతున్నాయి. ముసల్మానులకు వ్యతిరేకముగా జరిగిన ఉహద్ యుద్ధంలో వీరు పాల్గొన్నందున, ఆనాటి నుండి వీరు బహిర్గతముగానే ముసల్మానులతో పోరాడటానికి ఉత్సాహాన్ని ప్రదర్శించడం ప్రారంభించారు. పైగా వారి దుర్మార్గములు కూడ పెరిగిపోయాయి. రెండవ కారణమేమనగా, పవిత్రమైన మక్కా నగరానికి వెళ్ళునట్టి ప్రాధానమైన రహదారిపై ముస్తలిఖ్ తెగవారికి పట్టు ఉన్నది. అందువలన వీరు మక్కాలో ఉన్నటు వంటి మునల్మానులతో వ్యవహారాలను కొనసాగించుకోకుండా నిలువరించుటకు గట్టి అట్టుగోడలా నిలవసాగారు.

**(మరూయాతే ఘజ్వా బనీ ముస్తలిఖ్ , రచయిత ఇబ్రాహీం బిన్ ఇబ్రాహీం. పేజి 89, ప్రచురణ అహయా అత్తారాసుల్ ఇస్లామీ)**

మూడవ మరియు అతి ప్రాధానమైన కారణమేమనగా, ముస్తలిఖ్ తెగకు చెందిన నాయకుడు హారిస్ బిన్ ఉబై జిరార్ తమ జాతి మరియు అరబ్ ప్రజలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయుటకు రెచ్చగొట్టాడు. ఈ క్రమంలో అతడు మదీనాకు సుమారు 96 మైళ్ళ దూరంలో ఒక చోట సైన్యాన్ని ప్రోగుచేయడం ప్రారంభించాడు. **(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 344, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)(ఫ్రాంగ్ సీరత్ పేజి 226, ప్రచురణ జవార్ అకాడమీ కరాచీ)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు కూడ సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో ఈ యుద్ధంకు గల కారణాలను ఈ విధముగా పేర్కొన్నారు. "ఖురైష్‌ల వ్యతిరేకత రోజు రోజుకు చాలా భయంకరమైన రూపాన్ని దాల్చుతున్నది. వారు తమ పన్నాగాలతో అరబ్‌కు చెందిన అనేక తెగలవారిని ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకుడికి వ్యతిరేకముగా పోరాడుటకు సిద్ధము చేశారు. అంతేగాకా వారి శత్రుత్వం మరొక నూతన కుట్రకు దారి తీసింది. అదేమనగా, ముసల్మానులతో సత్సంబంధాలను కల్గిఉన్నటువంటి హిజ్జాజ్ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగలవారు ఖురైష్‌ల విష ప్రచారానికి గురై ముసల్మానులకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుటకు సిద్ధమై పోయారు. ఈ వ్యవహారంలో బనూ ఖజాఅకు చెందిన ఒక ఉపశాఖ అయినా ముస్తలిఖ్ తెగవారు మొదటి అడుగువేస్తూ మదీనా వారిపై దాఢి చేయుటకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఇందుకు వారి నాయకుడైన హారిస్ బిన్ ఉబై జిరార్ ఆ ప్రాంతానికి చెందిన ఇతర తెగలవారిలో పర్యటించి కొన్ని తెగల వారిని తమతో కలుపుకున్నాడు. " **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) , హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి. ఎం.ఏ పేజి 557)**

ముస్తలిఖ్ తెగవారు చేస్తున్న తయారిని గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బురైదహ్ బిన్ హుసైబ్ అస్లమీ రజిను పరిస్థితులను తెలుసుకోని రమ్మని పంపించారు. వారు బయలుదేరినారు. వారి చెలిమ వద్ద వారిని చూశారు. బురైదహ్ రజి ఆ మోసపోరిత జాతి వారిని చూశారు. వారు కేవలం ఏకం కావడమే గాకుండా చుట్టు ప్రక్కల ప్రజలను కూడ ఏకం చేశారు. వారు హజ్రత్ బురైదహ్ రజిను నీవు ఎవరివి? అని అడిగారు. అందుకు హజ్రత్ బురైదహ్ రజి నేను మీ తెగకు చెందిన వాడినే అని సమాధానం ఇచ్చారు. నేను మీ సైనికి ఏర్పాట్లును గూర్చి విన్నాను. అందుకే మీ వద్దకు వచ్చాను అని తెలిపారు. అలా చాలా వివేక వంతముగా వ్యవహరిస్తూ వారి యుద్ధ తంత్రాలన్నింటిని వివరముగా తెలుసుకోని హజ్రత్ బురైదహ్ రజి హుజూర్ (స) సన్నిధికి చేరుకున్నారు. ఆపై అక్కడి పరిస్థితులన్నింటిని గూర్చి వివరించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులను సమావేశపర్చి, శత్రువుల ప్రయత్నాలను గూర్చి తెలియజేశారు. తద్వారా ఇస్లామీయ సైన్యం చాలా వేగంగా ఏర్పాట్లు చేసుకోని వారివైపు బయలుదేరింది.

ముస్తలిఖ్ తెగవారి వైపు హుజూర్ (స) బయలుదేరిన వివరాలు ఒక కథనములో ఈ విధముగా గలవు. హుజూర్ (స) హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజిను మదీనాకు ఉపనాయకుడిగా నియమించారు. ఇబ్నే హష్షామ్ హజ్రత్ అబూజర్ ఘిఫ్ఫారీ రజిను నియమించినట్లుగా పేర్కొన్నారు. అదే విధముగా హజ్రత్ నమైలహ్ బిన్ అబ్దుల్లాహ్ రజి పేరును కూడ పేర్కొన్నాఏరు. మొత్తానికి ఈ సైన్యం బయలు దేరింది. ఇస్లామీయ సైన్యంలో 700ల మంది ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 5వ సంవత్సరం, షహ్‌బాన్ 2వ తేదిన మదీనా మునవ్వరా నుండి బయలుదేరినారు. ఇస్లామీయ సైన్యంను తీసుకోని ముస్తలిఖ్ తెగవైపు బయలుదేరినారు. హజ్రత్ మస్వూద్ బిన్ హునైదహ్ రజి మురైసిఅ ప్రాంత మార్గమునకు మార్గదర్శకుడిగా కొనసాగారు. ఈ ప్రయాణంలో ముసల్మానుల వద్ద 30 గుర్రాలు ఉండగా వాటిలో ముహాజిర్ల వద్ద 10 గుర్రాలు ఉన్నాయి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు రెండు గుర్రాలున్నాయి. లిజాజ్ మరియు జరిబ్. ముహాజిర్లలో 10గుర్రాలను కల్గిఉన్న అనుచరుల పేర్లు ఈ విధముగా ఉన్నాయి. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి, హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజి, హజ్రత్ ఉస్మాన్ ఘనీ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి, హజ్రత్ మిఖ్దాద్ బిన్ అమర్ రజిలు. అన్సార్‌లలో 20 గుర్రాలను కల్గియున్నప్పటికి 15 మంది అనుచరుల పేర్లు మాత్రమే పొందుపర్చబడ్డాయి. వారు : హజ్రత్ సఅద్ బిన్ ముఅజ్ రజి, హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్ రజి, హజ్రత్ అబూ అబ్‌స బిన్ జబర్ రజి, హజ్రత్ ఖతాదహ్ బిన్ నూఅమాన్ రజి, హజ్రత్ ఉవైమ్ బిన్ సాఇదహ్ రజి, హజ్రత్ మఅని బిన్ అద్ది రజి, హజ్రత్ సఅద్ బిన్ జైద్ అస్‌హలీ రజి, హజ్రత్ హారిస్ బిన్ హజ్‌మహ్ రజి, హజ్రత్ ముఅజ్ బిన్ జబల్ రజి, హజ్రత్ అబూ ఖతాదహ్ రజి, హజ్రత్ అబూ ఉబై బిన్ కఅబ్ రజి, హజ్రత్ హుబాబ్ బిన్ మున్‌జిర్ రజి, హజ్రత్ జియాద్ బిన్ లబీద్ రజి, హజ్రత్ ఫర్వా బిన్ అమర్ రజి, హజ్రత్ ముఅజ్ బిన్ రిఫాఅ బిన్ రాఫిఅ రజిలు.

మొత్తానికి ఈ వివరణలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చాలా మంది కపటవిశ్వాసులు బయలుదేరినట్లు కూడ ప్రస్తావించడం జరిగింది. వారు ఇంతకు ముందు ఎన్నడు కూడ ఇలా ఏ యుద్ధంలో పాల్గొనడం కోసం రాలేదు. కాని ఈ యుద్ధంలో ఎందుకు బయలుదేరినారు?. అందుకు సమాధానం ఏమిటనగా, వారికి జిహాద్ చేయాలనే ఆసక్తి ఏ మాత్రం లేదు. కాని ఒకవేళ యుద్ధంలో గెలిచినచో తమకు కూడ యుద్ధ సంపదను లభిస్తుందని, కేవలం యుద్ధ సంపదను పొందడం కోసమే వారు బయలుదేరినారు. **(సబీలుల్ హుదా వ ర్రిషాద్, సంపుటి 4, పేజి 344, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993) (అల్ బదాయత్ వ న్నిహాయత్, సంపుటి 4, పేజి 169, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)( కితాబుల్ మఘాజీ సంపుటి 1, పేజి 341-343, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004)(అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ, సంపుటి 6, పేజి 82, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995) (సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 7, పేజి 154, దారుస్సలామ్).**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ యుద్ధంను గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు. " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ముస్తలిఖ్ తెగవారి సమాచారం తెలియగానే హుజూర్ (స) మిక్కిలి జాగ్రత కోసం బురైదహ్ బిన్ హుసైబ్ రజి పేరు గల ఒక అనుచరుడిని పరిస్థితులను, ఏర్పాట్లును గూర్చి వివరముగా తెలుసుకరావడం కోసం ముస్తలిఖ్ తెగవారివైపు పంపించారు. అంతేగాకా చాలా త్వరగా తిరిగి వచ్చి అక్కడ జరుగుతున్న వాస్తవాన్ని గూర్చి తమకు సమాచారం అందించాలని సూచించారు." ఏమి జరుగుతుంది?. వాస్తవం ఏమిటి?. వాటిని గూర్చి తెలియజేయుము. " బురైదహ్ వెళ్ళి చూడగా, నిజానికి అక్కడ చాలా పెద్ద ఎత్తున సైన్యంను ఏర్పాటు చేసి మదీనాపై దాడి చేయుటకు ఉత్సాహంగా, వేగంగా ఏర్పాట్లు చేయడం కనిపించింది. వారు రజి వెంటనే తిరిగి వచ్చి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వాస్తవాలను తెలియజేశారు. హుజూర్ (స) తమ విధానం ప్రకారంగా ముస్తలిఖ్ తెగవారివైపు బయలుదేరాలని ముసల్మానులకు సూచించారు." వారు మదీనాపై దాడి చేయడానికి ముందే మనం వారివైపు బయలుదేరాలి అని హుజూర్ (స) సూచించారు. "ఈ యుద్ధం కోసం అనేక మంది అనుచరులు హుజూర్ (స)తో బయలుదేరుటకు సిద్ధమైనారు. ఒక విధముగా చూసినచో కపట విశ్వాసులు కూడ పెద్ద సంఖ్యలో బయలుదేరినారు. వాస్తవానికి అంతకు ముందు ఎన్నడు కూడ వారు ఆ సంఖ్యలో బయలుదేరలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రతినిధిగా మదీనాకు అబూ జర్ ఘిఫ్ఫారి రజిను కొన్ని కథనాల ప్రకారంగా జైద్ బిన్ హారిస్ రజి అమీర్‌గా నియమించి, అల్లాహ్ పేరు స్మరిస్తూ హిజ్రి 5వ సంవత్సరము, షహ్‌బాన్ మాసంలో మదీనా నుండి బయలుదేరినారు. సైన్యంలో కేవలం 30 గుర్రాలు మాత్రమే ఉన్నాయి. ఒంటెల సంఖ్య కొంచెం ఎక్కువగానే ఉన్నాయి. ఆయా గుర్రాలు మరియు ఒంటెలపైనే ముసల్మానులు వంతుల వారిగా కలిసి మెలసి ప్రయాణించారు. " **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 557-58)**

ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి మరల ఇలా తెలిపారు. " మార్గమధ్యలో ముసల్మానులకు అవిశ్వాసులకు చెందిన ఒక గూడచారి ఎదురుపడ్డాడు. అతనిని బంధించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ప్రవేశ పెట్టారు. హుజూర్ (స) అతడు నిజముగా గూడచారియేనా? కాదా? అని పరీక్షించిన తరువాత అవిశ్వాసులను గూర్చిన సమాచారంను రాబట్టుటకు ప్రయత్నించారు. కాని అతడు చెప్పడానికి నిరాకరించాడు. నిజానికి అతని వ్యవహారం అనుమానస్పధంగా ఉన్నందున ఆనాటి యుద్ధ చట్ట నియామావళి ప్రకారం " ఆ కాలంలో యుద్ధం కోసం ఏర్పర్చుకున్నటువంటి శిక్షల ప్రకారంగా " హజ్రత్ ఉమర్ రజి అతడిని హత్య చేశారు. ఆ తరువాత ఇస్లామీయ సైన్యం ముందుకు కొనసాగింది. ముస్తలిఖ్ తెగవారికి ముసల్మానుల రాకడను గూర్చి మరియు వారి గూడచారి చంపబడ్డాడు అనే విషయం తెలిసినప్పుడు వారు చాలా భయాందోళనలకు గురైనారు. ఎందుకనగా వారి అసలు ఉద్దేశం ఏదో ఒక విధముగా మదీనాపై అకస్మత్తుగా దాడి చేయడం. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు చూపు మరియు జాగ్రత చర్యల వలన వారికి లాభము కంటే నష్టం కనిపించసాగింది. అందుకే వారు చాలా ఆందోళనకు గురైనారు. అంతేగాకా వారికి సహాయం అందించుటకు అక్కడ ప్రోగైన ఇతర తెగల వారు కూడ దేవుని దయ వలన ఎంతగా భయభ్రాంతులకు గురైనారనగా వారు తమ సహాయంను వదిలివేసి అక్కడి నుండి తమ తమ ఇళ్ళకు వెనుదిరిగి చూడకుండా పారిపోయారు. అయితే ముస్తలిఖ్ తెగవారి మెదడులలోకి ఖురైష్‌లు ముసల్మానుల విషయంలో ఎంతటి శత్రుత్వంను నింపారనగా, ఇంత జరిగినా కూడ వారు ఇంకా యుద్ధం చేయాలనే సంకల్పంను మాత్రం వీడలేదు. పైగా పూర్తి సన్నహాలతో ముసల్మానులను ఎదుర్కొనుటకు ఏర్పాట్లు చేసుకోసాగారు." **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి. ఎం.ఏ పేజి 558)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మురైసిఅ ప్రాంతానికి చేరుకున్న తరువాత తోలు గుడారమును ఏర్పాటు చేశారు. హుజూర్ (స) గారి పవిత్ర సతీమణులలో హజ్రత్ ఆయిషా సిద్దీఖా రజి గారు హుజూర్ (స)కు తోడుగా ఉన్నారు. కొందరు రచయితలు హజ్రత్ ఉమ్మే సల్మా రజి గారు కూడ హజ్రత్ ఆయిషా రజితో పాటు ఉన్నారని పేర్కొన్నారు. వారి దృష్టిలో బుఖారికి చెందిన కథనము ఉన్నటు వంటి హజ్రత్ ఆయిషా రజి గారి పదాలు "ఫఖరజ సహ్‌మీ అనగా చిట్టీలో నా పేరు వచ్చింది " ను ఆధారం చేసుకోని ఈ యుద్ధంలో పవిత్ర సతీమణులలో హజ్రత్ ఆయిషా రజి గారు

ఒక్కరే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు యుద్ధానికి వెళ్ళినట్లుగా అర్థమవుతుందని పేర్కొన్నారు. **(ఫతహుల్ బారీ అనువాదం. (ఫైజుల్ బారి) అధ్యాయం 19, పేజి 193 కితాబుతఫ్సీర్, ప్రచురణ అస్‌హాబుల్ హదీస్ లాహోర్)** ఈ యుద్ధంనులో ముసల్మానుల నినాదనంను గూర్చి ఇబ్నే హష్షామ్ ఇలా వ్రాసారు. ముస్తలిఖ్ యుద్ధంలో ముసల్మానుల నినాదం **యా మన్‌సూరు అమిత్ అమిత్** అయి ఉండెను.

అర్ధమేమనగా, ఓ సహాయంను పొందువ్యక్తి, చంపివేయుము, చంపివేయుము. ఈ నినాదంను ఎంచుకోవడానికి గల కారణమేమనగా, ముసల్మానులు మరియు అవిశ్వాసుల మధ్య పోలికలు ఉండకుండా చూడడం, మరియు రాత్రివేళలో కూడ ముసల్మానులు ఒకరు మరొకరిని సులువుగా గుర్తు పట్టడం కోసం. **(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 358, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993) (మరూవాతే ఘజ్వా బనూ ముస్తలిఖ్ ఇబ్రాహీం బిన్ ఇబ్రాహీం. పేజి 109, ప్రచురణ అహయాఉత్తరాసుల్ ఇస్లామీ) (సీరతున్నబవియ్యతు హష్షామ్, పేజి 673, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)**

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను వరుస క్రమంలో నిలబెట్టారు, ముహాజిర్ల పతాకమును హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజికు అప్పగించారు. మరొక కథనము ప్రకారముగా హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజికు అప్పగించినట్లుగా పేర్కొనడం జరిగింది. అదే విధముగా అన్సార్ల పతాకమును హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజికు అందించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజికు ప్రజల ముందు అనగా శత్రువుల ముందు ఇలా ప్రకటించమని ఆదేశించారు. అనగా ఓ ప్రజలారా!. అల్లాహ్ తప్ప మరొ ఆరాధ్యుడు లేడని పలకండి. తద్వారా మీరు మీ ప్రాణాలను, మీ సంపదను కాపాడుకో గల్గుతారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి కూడ అలాగే ప్రకటించారు. కాని అవిశ్వాసులు తిరస్కరించారు. కొంత సమయం వరకు బాణాలు వేసుకున్నారు. ముందుగా అవిశ్వాసుల నుండి ఒక వ్యక్తి బాణము వేశాడు. ఆ తరువాత ముసల్మానులు కూడ కొంత సమయం వరకు బాణాలు వేశారు. ఆ తరువాత దాడి చేయండి అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఆదేశించారు. ఫలితముగా అనుచరులందరు ఐక్యముగా ఒకేసారి దాడి చేశారు. అవిశ్వాసులలు ఏ ఒక్కడు కూడ పారిపోలేక పోయాడు. వారిలో 10 మంది మరణించగా, మిగిలిన వారందరు ఖైదీ చేయబడ్డారు. హుజూర్ (స) ఆ తెగకు చెందిన పురుషులను, స్త్రీలను, వారి సంతానంను మరియు వారి పశువులను బంధించారు.

**(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 345, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ ఇలా వివరముగా తెలిపారు. " ఆం హజ్రత్ సల్లల్లహు అలైహి వసల్లం మురైసిఅ చేరుకున్నారు. ఆ ప్రాంతానికి సమీపంలోనే ముస్తలిఖ్ తెగవారు నివాసం ఉంటున్నారు. ఈ ప్రాంతం సముద్రానికి ఒడ్డు సమీపంలో మరియు మక్కా, మదీనాల మధ్యలో ఉన్నది. హుజూర్ (స) గుడారాలను ఏర్పాటు చేయమని ఆదేశించారు. వరుస క్రమములను చేసిన తరువాత, పతాకములను అప్పగించిన తరువాత హుజూర్ (స) హజ్రద్ ఉమర్ రజితో ముందుకు వెళ్ళుము , ఆపై ముస్తలిఖ్ వారిలో ఈ విధముగా ప్రకటన చేయుము అని ఆదేశించారు. ఆ ఆదేశమేమనగా, ఒకవేళ ఇప్పటికైన మీరు ఇస్లాం పట్ల శత్రుత్వంను వీడినచో" శత్రుత్వంను వదిలి వేసినచో " మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నాయకత్వంను స్వీకరించినచో వారికి రక్షణ కల్పించబడును. " ఇక్కడ మాతమార్పిడిని గూర్చిన ప్రస్తావన లేదు. కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నాయకత్వంను స్వీకరించుము అని మాత్రమే గలదు. " మరియు ముసల్మానులు వెనుదిరిగి పోతారు. అని ప్రకటన చేశారు. కాని అవిశ్వాసులు తీవ్రముగా వ్యతిరేకించారు, పైగా యుద్ధం కోసం ముందుకు వచ్చారు. ఎంతగా అనగా అందరి కంటే ముందుగా యుద్ధంలో బాణాలు వేసినవారు ఎవరు? అని చూసినచో అది వారేనని తెలుస్తుంది. " అనగా ముస్తలిఖ్ తెగవారు. " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పరిస్థితిని చూసిన తరువాత హుజూర్ (స) యుద్ధం ప్రారంభించండి అని అనుచరును ఆదేశించారు. కొంత సమయం వరకు ఇరుపక్షాల మధ్య భీకరముగా బాణాల యుద్ధం జరిగింది. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడి చేయమని అనుచరులను ఆదేశించారు. అలా అకస్మిక దాడి వలన అవిశ్వాసులు మైదానంలో నిలబడలేక పోయారు. ఆ అవకాశంలో ముసల్మానులు ఎంతో తెలివిని ప్రదర్శిస్తూ ముట్టడికి పాల్పడ్డారు. ఫలితముగా వారి తెగవారందరు బంధీలైనారు, ఆయుధాలను పడవేయడం తప్ప మరొక దారి వారికి లేకుండెను. కేవలం 10 మంది అవిశ్వాసులు మరియు ఒక ముసల్మానుడు మృతి చెందడంతో ఈ భయంకరమైన రూపాన్ని దాల్చిన పరిస్థితులు అంతమైపోయాయి. యుద్ధం ముగిసిపోయింది. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 558-559)**

ఈ రోజు ఒక అమరుడు మరియు ఇతర మృతులను గూర్చి ప్రస్తావించుతాను. అందుకే ఈ జుమా ప్రసంగాన్ని సంక్షిప్తముగా ఇస్తున్నాను. తద్వారా మృతుల ఆధారముగా ప్రస్తుతం మనం జీవిస్తున్న పరిస్థతుల దుఆలవైపు శ్రద్ధను కల్పించాలను కుంటున్నాను.

ఒక భయంకరమైన ఘటన. దౌర్జన్యం, దుర్మార్గం హద్దులు దాటిందనడానికి ఈ ఘటనయే ఒక ఉదాహరణ. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుమార్తే కొడుకును మరియు హుజూర్ (స) గారి కుటుంబీకులను హత్యచేయడం జరిగింది. ఈ ఘటన వలన ముసల్మానులు గుణపాఠం నేర్చుకోవడానికి బదులుగా నేటికి దౌర్జన్యానికి పాల్పడడం చాలా దురదృష్ట కరం. ముహర్రం నెలలో షియ్యా, సున్నిల అల్లరులు, లేదా ఉగ్రవాదుల దాడులకు చెందిన ఘటనలు పెరిగిపోతుంటాయి. ఈ ఘటనలలో ఇరుపక్షాల వారి ప్రాణాలు పోతుంటాయి. నిజం చెప్పదలచినచో ఈ వర్గపోరు మరియు స్వార్థపూరిత ప్రయోజనాలను నెరవేర్చుకోవాలనే ఆకాంక్ష ముస్లిం ప్రపంచంలో అల్లరులను, అలజడులను రేకిత్తించింది. మరొక్క మాటలో చెప్పదలచినచో సంవత్సరం మొత్తం ఉలమాలవైపు నుండి, వివిధ వర్గీయుల నుండి, ప్రభుత్వాల వైపు నుండి ఒకరిపై మరొకరు దాడులు చేసుకోవడం, దౌర్జన్యానికి పాల్పడడం వంటివి జరుగుతుంటాయి. అంతేగాని గుణపాఠం నేర్చుకుందాం! దేవునికి భయపడుదాం! అనే ఆలోచనలు మాత్రం వారికి రావడం లేదు.

ఈ అలజడులను అంతమొందించడం కోసం అల్లాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం ఏర్పాటు చేశాడు. దానిని ఆమోదించుటకు వారు సిద్ధముగా లేదు. వారు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేయుటకు సిద్ధముగా లేరు. వారికి ఉన్నటు వంటి ఏకైక మార్గం ఇదొక్కటే. దీని ద్వారనే ముస్లిం సమాజం ఐక్యమత్యం గల సమాజంగా రూపుదిద్దుకోగలదు. అలజడులన్నియు అంతమైపోవును. అంతేగాకా ముసల్మానులలో ఐక్యమత్యం ఏర్పడి వారికి సుఖవంతమైన జీవితం లభిస్తుంది. అందుకు ఇదొక్కటే మార్గం. ఆ ప్రజలు ఈ వాస్తవాన్ని అర్థం చేసుకుంటే ఎంత బాగుండును.

మొత్తానికి ఈ రోజులలో అహ్మదీయులు ఎక్కువగా దరూద్ షరీఫ్‌ను పఠించుట వైపు మరియు ముసల్మానులు ఏకం కావడం కోసం ప్రత్యేకముగా దుఆలు చేయాలని సూచిస్తున్నాను. తమ తమ స్థితిగతులను కూడ చక్కదిద్దుకోవలెను. అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని పెంచుకోవడానికి కూడ మనం ప్రత్యేకమైన శ్రద్ధను ఏర్పర్చుకోవాలి. అల్లాహ్ తాలా అందరికి ఇందుకు అనుగ్రహాన్ని అందించుగాకా!.

నేను ముందుగా తెల్పినట్లుగా కొందరు అమరులు మరియు మృతులను గూర్చి ప్రస్తావించుతాను. వారిలో ఒకరు అమరులు. ఆ అమరుని పేరు బోంజా మహ్మూద్ గారు. వీరిని జూన్ 21వ తేదిన ఉగ్రవాదులు వారి ఇంట్లోకి ప్రవేశించి హత్య చేశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారికి 64 సంవత్సరాలు. వారి జ్ఞాపకార్థం ఇద్దరు భార్యలు, 14 మంది పిల్లలు ఉన్నారు.

నవీద్ నయీం ముబల్లిఘ్ సిల్‌సిలా గారు ఈ విధముగా వ్రాసారు. టోగోకు చెందిన ఉత్తర రీజన్‌యొక్క రాజధానికి సమీపంలో తామా నజ్వారే అనే ప్రాంతంలో జమాఅత్ ఉన్నది. ఈ ప్రాంతం బుకీనాఫాసూతో కలిసినటు వంటి సరిహద్దు ప్రాంతంలో గలదు. బోంజా గారికి ఆ జమాఅత్‌కు చెందిన ప్రారంభ సభ్యులలో పరిగణించబడు భాగ్యము లభించినది. వ్యవసాయం చేస్తూ తమ జీవనోపాధిని కొనసాగించేవారు. అక్కడే వారు ఒక తాత్కాలిక నివాసంను ఏర్పాటు చేసుకున్నారు. వర్షా కాలంలో భార్యపిల్లలతో కలిసి అక్కడికే వెళ్ళేవారు. వేసవి కాలంలో ఆ ప్రాంతానికి దూరంలో ఉన్నటువంటి తమ స్వగ్రామానికి వచ్చేవారు. వర్షకాలంలో మాత్రమే అక్కడికి వెళ్ళేవారు. ప్రస్తుతం వారు తమ వ్యవసాయ క్షేత్రంలోనే ఉంటున్నారు. జూన్ 21వ తేది రాత్రివేళ 8 గంటల సమయంలో 4గురు ఉగ్రవాదులు వారి ఇంట్లోకి చొరబడ్డారు. టార్జ్‌లైట్ వేశారు. వారి 14 సంవత్సరాల కుమారుడు ఇంట్లో వెలుతురును చూసి వెంటనే అక్కడికి చేరుకున్నాడు. అక్కడ చూడగా వారి తండ్రిని ఉగ్రవాదులు చుట్టుముట్టి ఉన్నారు. అందుకు అతడు భయపడి అక్కడి నుండి ఆ బాలుడు పారిపోయాడు. మొత్తానికి ఆ ఉగ్రవాదులు మెడ క్రింద భాగంలో తుపాకి పెట్టి పైకి పేల్చారు. తూట ముక్కును చీల్చుకుంటూ బయటికి వెళ్ళింది. ఆ సమయంలో వారు అల్లాహ్ సన్నిధికి చేరుకున్నారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఉగ్రవాదులు ఆ ఘటన తరువాత అక్కడి నుండి వెళ్ళిపోయారు. కుటుంబ సభ్యులలో ఎవరికి ఎలాంటి నష్టాన్ని చేకూర్చలేదు. కేవలం వారిని చంపాలనే ఉద్దేశంతోనే వచ్చినట్లు ఉన్నారు. అందుకే వచ్చారు. ఘటన గూర్చి తెలియగానే అక్కడికి సమీపంలో ఉన్నటు వంటి మిలటరీ వాళ్ళు కూడ చేరుకున్నారు. ప్రస్తుతం అక్కడి ప్రభుత్వానికి అధికారాలు చాలా పరిధిలో ఉన్నాయి. ఉగ్రవాదులు అన్ని చోట్ల ఆధిపత్యాన్ని చలాయించడం ప్రారంభించారు. మృతదేహాన్ని మిలటరీ వారు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. చుట్టు ప్రక్కల ఉగ్రవాదుల కోసం కుంబింగ్ చేపట్టిన తరువాత మరుసటి రోజున కార్యకలాపాలన్నింటిని ముగించుకోని కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

ఆ ప్రాంతంలోని ప్రాంతీయ మిష్నరి మామా బేయూల్ సాహెబ్ ఇలా తెలిపారు. మృతుడు ప్రారంభపు బైఅత్ చేసినవారిలో ఒకరు. చాలా ప్రారంభ కాలంలో వారు బైఅత్ చేశారు. బైఅత్ తరువాత వారు నమాజ్‌లలో మరియు జమాఅత్ కార్యక్రమాలన్నింటిలో క్రమం తప్పకుండా పాల్గొనేవారు. అదే విధముగా క్రమం తప్పకుండా చందాలను చెల్లించడం ప్రారంభించారు కూడ.

వారి వార్డుకు చెందిన మిష్నరీ జదామా తాహిర్ గారు ఇలా తెలిపారు. వారు 2007లో బైఅత్ చేశారు. వారు బైఅత్ చేసిన తరువాతనే రమజాన్ మాసం ప్రారంభమైనది. పైగా వర్షకాలం. వరిసాగుకోసం పొలం దున్నే పనులు ప్రారంభమైనాయి. ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అతనితో " నీవు ముసల్మానుడివి అయ్యావు. ఉపవాసాలు ఉంటావా? లేదా వ్యవసాయం చేస్తావా?. ఎందుకనగా, ఉపవాసం ఉంటూ అంతగా శ్రమించలేవు. మేము శ్రమిస్తున్నాము. కావున మా పంటలు బాగా వస్తాయి. " అని ఆట పట్టించేవారు. అందుకు వారు " నేను ఇస్లాంను మనస్ఫూర్తిగా విశ్వసించాను. అందువలన నేను తప్పకుండా ఉపవాసాలను పాటిస్తాను. ఇకపోతే పంటల విషయం అల్లాహ్‌కే బాగుగా తెలుసు. నాకు సాధ్యమైనంత వరకు శ్రమిస్తాను, నా అదృష్టంలో ఉన్నంత నాకు తప్పకుండా దొరుకుతుంది. ఆ అల్లాహ్ నాకు తప్పకుండా ఇస్తాడు." అని సమాధానం ఇచ్చారు. అల్లాహ్ మహత్యం వలన ఆ సమయంలో వర్షాలు పడడం ఆగిపోయాయి. రమజాన్ మాసం మొత్తం వర్షాలు పడలేదు. అందువలన వారు కూడ చాలా ప్రశాంతంగా ఉపవాసాలను

పాటించారు. పండుగ తదుపరి రోజు నుండి వర్షాలు ప్రారంభమైనాయి. ఆ తరువాత ఆప్రాంతం వారు, ఆ గ్రామం వారు అందరు వచ్చి వ్యవసాయ పనులను ప్రారంభించారు. ఆ విధముగా అల్లాహ్ తాలా వారిని ఆట పట్టించేవారిని కూడ పని చేయకుండా అడ్డుకున్నాడు. మరియు తన దాసుడికి ప్రార్థనలు చేసుకోను భాగ్యమును కల్పించాడు.

జమాఅత్ ఏర్పడిన నాలుగు సంవత్సరాల తరువాత ఆ ప్రాంతంలో మస్జిద్‌ను నిర్మించాలని కేంద్రం ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ మస్జిద్‌ను ఎందుకు నిర్మిస్తున్నారు? మీరు వచ్చి మా మస్జిద్‌లోనే నమాజ్ చదువుకోవచ్చును కదా? అని అహ్మదీయేతరులు ఒత్తిడిని తీసుకవచ్చారు. కాని అందుకు వారు మాత్రం మేము మా మస్జిద్‌ను నిర్మించుకుంటాము అని సమాధానం ఇచ్చారు. అలా ఆ మస్జిద్ నిర్మించిన తరువాత నుండి వారు ఆ గ్రామంలో నివాసం ఉన్న రోజులలో క్రమం తప్పకుండా మస్జిద్‌కు వెళ్ళి 5 పూటల నమాజ్ చేసేవారు. వారి పెద్ద సోదరుడు యాకూబ్ గారు ఇలా తెలిపారు. మృతుడు చాలా సున్నిత మనస్థత్వం గలవారు. ఎన్నడు ఎవరి గురించి చెడుగా ఆలోచించలేదు. వంశీయులలో ఏదేని సమస్య తలెత్తినప్పుడు ఎవరితో పరిష్కారం కానప్పుడు వారి వద్దకు వెళ్ళేవారు. మృతుడు చాలా సులువుగా ఆ సమస్యకు పరిష్కారం చేసేవారు.

అల్లాహ్ తాలా మృతి స్థాయిని పెంచుగాకా!. వారి సంతానానికి మరియు వారసులకు వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా! ఆ ప్రాంతంలోని ఉగ్రవాద సంస్థలను అల్లాహ్ తాలా త్వరగా అంతం చేయుగాకా!. ఆ ప్రాంతంలో శాంతి, సామరస్యతలను నెలకొల్పుగాకా!. ఇప్పుడు ఉన్నటు వంటి పరిస్థితులను గూర్చి ప్రజలు పరస్పరం పోరాడుకుంటున్నారు లేదా ముస్లిం వర్గీయులు అలజడులను సృష్టింస్తున్నారు అని అంటున్నారు. కాని నిజానికి ఈ ఘటనల వెనకాల, దాడుల వెనకాల అగ్రరాజ్యాల హస్తం దాగి ఉన్నది. వారు తమ స్వప్రయోజనాల కోసం ఈ దేశాలలో ఉగ్రవాదులను పెంచిపోషిస్తున్నారు. ఆపై శాంతి భద్రతలను నెలకొల్పుచున్నట్లుగా నటిస్తూ ప్రజల నుండి సానుభూతి పొందుటకు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ ఈ అగ్రరాజ్యాల వారు వారికి చాటుగా సహాయ సహకారాలు అందించనిచో ఆయా సంస్థల మనుగడయే కొనసాగడమే కష్టతరమవుతుంది. తాము ఏం చేస్తున్నాము? అని ముసల్మానులకే అర్థం కావడం లేదు. కొన్ని ముస్లిం సంస్థలు ఉన్నాయి. కొన్ని రాజకీయ సంస్థలు ఉన్నాయి. వారు కూడ ఈ ఉగ్రవాదులతో చేతులు కలిపారు.

తదుపరి ప్రస్తావన గౌ॥ రషీద్ అహ్మద్ గారిది. వీరు నాజిరే ఉమూరే ఆమాకు మాజి సహాయాధికారిగా కొనసాగారు. మరియు వీరు నూర్ హుస్సైన్ సాహెబ్ గారి కుమారుడు. కొన్ని రోజుల క్రితం 86 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

వారు ఖాదియాన్‌లో జన్మించారు. జన్మ:త అహ్మదీయులు. వీరి వంశంలో అహ్మదియ్యత్ వీరి తండ్రి గారైన నూర్ హుస్సైన్ గారి ద్వారా వచ్చింది. నూర్ హుస్సైన్ గారు 1924లో రెండవ ఖలీఫాగారి కాలంలో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును పొందారు. రషీద్ గారు ప్రాథమిక బోధనలను ఖాదియాన్‌లోనే నేర్చుకున్నారు. పాకిస్తాన్ ఏర్పడిన తరువాత 10వ తరగతి పూర్తి చేసి జమాఅత్‌కు సేవలందించడం ప్రారంభించారు. 1998లో వీరు పదవి విరమణ పొందినప్పటికి , పదవి కాలంను పెంచడం వలన 2021 వరకు వారు ఆరోగ్యముగా ఉన్నంత కాలం సేవలందించు భాగ్యమును పొందారు. మృతుడు జమాఅత్‌కు సేవలందించిన కాలాన్ని చూసినచో సుమారుగా 65 సంవత్సరాలు ఉంటుంది.

అనేక విశిష్టతలను కల్గియున్నవారు. ఏ రోజు పనిని ఆ రోజుయే పూర్తి చేసే అలవాటు గల వ్యక్తి. జమాఅత్ పట్ల పూర్తి విధేయతతో మరియు బాధ్యతయుతంతో, జమాఅత్ అంశాలను గోప్యముగా ఉంచుతూ వాటిని నిర్వహించే గొప్ప వ్యక్తి. సమయపాలన వారి ప్రత్యేకమైన లక్షణం. వసియ్యత్ వ్యవస్థలో భాగస్వాములైనారు. చాలా బాధ్యతతో చందాలను చెల్లించేవారు. ప్రారంభ సమయంలోనే చందాలను చెల్లించేవారు. జమాఅత్ యొక్క ప్రతి ప్రోత్సాహంలో భాగస్వాములు కావడం కోసం ప్రయత్నించేవారు. బంధువు మిత్రులను తమ స్వంత వారివలే చూసుకునేవారు. అవసరం ఉన్నవారికి ఎవరికి తెలియకుండా సహాయం చేసేవారు. ఖిలాఫత్ పట్ల వారికి ప్రత్యేకమైన ప్రేమాభిమానాలు ఉండేవి. రెండవ ఖలీఫా కాలం నుండి 5వ ఖలీఫా వరకు అన్ని సమయాలలో వారు అనేక రకాలైన సేవలను అందించారు. సేవలను కూడ చాలా వినయంగా అందించేవారు. ఎంతో ప్రశాంతంగా సేవలందించేవారు. నిస్వార్థమైన సేవలను అందించేవారు. 1974 నుండి 1984 వరకు గల అత్యంత సంక్లిష్ట పరిస్థితులలో కూడ పూర్తి స్థాయిలో వ్యతిరేక పరిస్థితులు ఉన్నప్పటికి వాటిని అధిగమిస్తూ సేవలందించు భాగ్యమును పొందారు. 1974లో వ్యతిరేక పరిస్థితులు ఎదురైనప్పుడు పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. వారిని అరెస్ట్ చేసిన తరువాత పోలీసులు వారిని బస్సులో ఫైసలాబాద్ తీసుకవెళ్ళుచుండగా చున్యూట్ ప్రాంతంలో వ్యతిరేకులు గుంపులుగా వచ్చి వారిని తీసుకవెళ్ళుచున్న బస్సుపై దాడి చేశారు. పోలీసులు మరియు ఆ బస్సులో ప్రయాణిస్తున్నా ఇతర ప్రయాణికులు అక్కడి నుండి పారిపోయారు. పోలీసులు కూడ వారిని వదిలివేసి పారిపోయారు. పోలీసులు వారి చేతికి బేడీలు వేశారు. కావున ఆ దాడిలో పాల్గొన్న వారు వారి చేతికి బేడీలు ఉండగానే వారిపై కత్తితో దాడి చేసి వారిని తీవ్రముగా గాయపర్చినారు. దైవ మహత్యము వలన వారు ప్రాణాలతో బయటపడ్డారు. కొన్ని నెలల వరకు వారు ఆసుపత్రిలోనే ఉన్నారు. ఆ తరువాత మరల వారిని జైలుకు మార్చడం జరిగింది. ఆ దాడి వలనే వారి చేతి వ్రేళ్ళు తెగిపోయాయి. వారి ముఖముపై కూడ గాయాలైనాయి. చాలా కాలం వరకు వారు సరిగా మాట్లాడలేక పోయారు. మొత్తానికి అల్లాహ్ తాలా వారి ప్రాణాలను కాపాడినాడు.

సెప్టెంబర్ 1979లో రబ్వాలో నిరాధారమైన ఆరోపణల వలన హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ తాలాకు వ్యతిరేకముగా మరియు కొంత మంది పదవి దారులకు వ్యతిరేకముగా కేసు నమోదు చేయడం జరిగింది. వారిలో కూడ రషీద్ అహ్మద్ గారి పేరు కూడ ఉన్నది. చాలా కాలం వరకు ఆ కేసు కొనసాగింది. రషీద్ సాహెబ్‌కు వ్యతిరేకముగా మరియు మరో ముగ్గురు పదవి దారులకు వ్యతిరేకముగా 1987లో మరోసారి మరోక కేసు రబ్వా పోలీసు స్టేషన్‌లో నమోదు చేయడం జరిగింది. అలా వారికి చాలా కాలం పాటు కోర్టుల చుట్టూ తిరుగవలసి వచ్చింది.

వారి కుమార్తే అమతు స్సుబూర్ ఇలా తెలిపారు. సామూహిక నమాజ్‌ను క్రమం తప్పకుండా చదివేవారు. దేవుని దాసుల హక్కులను చెల్లిస్తూ ఉండేవారు. ఇతరుల బాధలను తమ బాధలుగా భావించేవారు, చాలా సార్లు కేవలం సమస్యను ముగించడం కోసం తమ హక్కును కూడ వదులుకునేవారు. వారి కుమార్తే మరల ఇలా తెలిపారు. తల్లిగారి మరణం తరువాత నేను తండ్రి గారి వద్దకు రావాలని నిశ్చయించుకున్నాను. కావున నా పిల్లలతో పాటు నేను నా తండ్రి గారి వద్దకు వచ్చాను. నేను రావడంతోనే నాకు వారు ఇలా హితోపదేశం చేశారు. ఒకవేళ మీరు నాతో ఉండాలనుకున్నచో మీ పిల్లలు కూడ సామూహికముగా నమాజ్‌లో క్రమం తప్పకుండా పాల్గొనేలా చూడాలి. జమాఅత్ కార్యక్రమాలలో పాల్గొనాలి. రాత్రివేళలలో బయట తిరుగకూడదు. పదవి దారులు ఏదేని పనికోసం పిలిచినచో తిరస్కరించకూడదు. మరల ఇలా తెలిపారు. ఈ క్రమ శిక్షణ నాకు చాలా ప్రయోజనంను చేకూర్చింది. అల్లాహ్ తాలా మృతున్ని కరుణించుగాకా!, మన్నించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!. వారి సంతతానికి కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును అనుగ్రహించు గాకా!.

తదుపరి ప్రస్తావన గౌ॥ చౌద్రీ ముతీఉర్రహ్మాన్ గారిది. వీరు నాయిబ్ నాజిర్ ఉమూరే ఆమాగా కొనసాగుచున్నారు. వీరి తండ్రి గారి పేరు చౌద్రీఅలీ అక్బర్ సాహెబ్. కొన్ని రోజుల క్రితం 89 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

వీరు కూడ జన్మ:త అహ్మదీయులే. వీరి కుటుంబంలో అహ్మదియ్యత్ వీరి తండ్రిగారైన చౌద్రీ అలీ అక్బర్ గారి ద్వార వచ్చింది. అలీ అక్బర్ గారు ఫిబ్రవరి 1916లో రెండవ ఖలీఫా సమక్షంలో బైఅతు చేయు భాగ్యమును పొందారు. పాకిస్తాన్ ఏర్పడిన తరువాత వారి తండ్రిగారైన చౌద్రి అలీ అక్బర్ గారు నాయిబ్ నాజిర్ తాల్లీమ్‌గా సేవలందించు భాగ్యమును పొందారు. చౌద్రీ ముతీఉర్రహ్మాన్ గారు ప్రాథమిక విద్యను ఖాదియాన్‌లోనే చదువుకున్నారు. పాకిస్తాన్ ఏర్పడిన తరువాత తమ చదువును పూర్తి చేసుకోని విద్యశాఖలో సేవలందించు భాగ్యమును పొందసాగారు. పదవి విరమణ పొందిన తరువాత కూడ వారే స్వచ్ఛందముగా తమ సేవలను అందించసాగారు. నాయిబ్ నాజిర్ ఉమూరే ఆమాగా సుమారు 25 సంవత్సరాల పాటు, అంతకు మించి కూడ, చివరి క్షణాల వరకు సేవలందించు భాగ్యమును పొందారు. చాలా మౌనంగా ఉంటూ, తమ పనులను తాము చేసుకునే మనవతా దృక్పథం గలవారు.

చౌద్రీ ముతీఉర్రహ్మాన్ గారు అనేక విశిష్టతలను కల్గియున్నవారు. ప్రారంభ వయస్సులోనే వసియ్యత్ వ్యవస్థతో ముడిపడి ఉండే భాగ్యాన్ని పొందారు. వసియ్యత్ లెక్కలను చాలా వివరముగా దాచిపెట్టేవారు. సమయపాలనను అనుసరించేవారు. క్రమం తప్పకుండా సామూహిక నమాజ్‌లను సల్పేవారు, క్రమం తప్పకుండా జమాఅత్ చందాలను చెల్లించేవారు. విజ్ఞాన సంపద అధికముగా ఉండేది. సాధారణ వ్యక్తిత్వం గలవారు. ప్రతి ఒక్కరితో మిత్రుడిగా, ప్రేమతో కలిసేవారు. ఎప్పుడైన ఏ సేవకుడితోనైన ఏదేని విషయంలో ఏదైన మాట వచ్చినచో అనగా మాట మాట పెరిగినచో సామరస్యం కోసం వారే ముందుగా పలికరించేవారు. కార్యాలయ పరంగా వారికి ఏ బాధ్యతను అప్పగించిన కూడ ఆ బాధ్యతను త్వరత్వరగా పూర్తి చేసేవారు. పనిలో జాప్యాన్ని ఏ మాత్రం ఇష్టపడేవారు కాదు. చివరి క్షణాల వరకు వారు ఆ విధానమునే అనుసరించారు. ఎన్నడు కూడ కార్యాలపు పనిని జాప్యం చేసేవారు కాదు. మృతుడు ఖిలాఫత్‌తో అనుసంధానం కావాలని, జమాఅత్ వ్యవస్థల పట్ల విధేయతను చూపాలని ఎల్లప్పుడు సూచిస్తూండేవారు. తమ సమీప బంధువులకు, వారికి ఒక కుమార్తే ఉన్నది, కావునా కుమార్తేను మరియు వారి పిల్లలకు కూడ ఖిలాఫత్‌ను అనుసరించడంలోనే శుభములు ఉన్నాయని తెలిపేవారు.

వారి శ్రీమతి కూడ కొన్ని సంవత్సరాల క్రితమే మృతి చెందినది. వారికి ఒకే ఒక కుమార్తే ఉన్నది, వారి అల్లుడు కూడ మృతి చెందాడు. ఈ బాధలన్నింటిని వారు ఎంతో సహనంతో ఓర్పుతో దిగమింగుకున్నారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా!, కరుణించుగాకా! వారి స్థాయిని పెంచును గాకా!. మృతుడు యు.కేకు చెందిన మాజి అన్సారుల్లాహ్ సదర్ చౌద్రి ఏజాజుర్రహ్మాన్ గారి పినతండ్రి.

తదుపరి ప్రస్తావన మంజూర్ భేగం సాహిబా గారిది. వీరు క్రీ॥శే॥ మహ్మూద్ అహ్మద్ భట్టి సర్గోదా గారి శ్రీమతి. కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతురాలు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అనుచరులైన హజ్రత్ చౌద్రి గులాం హుస్సేన్ సాహిబ్ రజియల్లాహు తాలా అన్‌హు గారి కోడలు.

మృతురాలి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి పెదనాన్న చౌద్రీ గులాం నబీ ఉల్వీ సాహెబ్ మరియు పిన్నాన్న చౌద్రీ అతా ముహమ్మద్ ఉల్వీ సాహెబ్‌ల ద్వారా చేరుకున్నది. ఈ ఇరువురు మహోన్నతులు చీచా అనే ప్రాంతంలో వాగ్వివాధములను విన్న తరువాత బైఅత్ చేశారు. మృతురాలి తండ్రిగారు చౌద్రీ ముహమ్మద్ అబ్దుల్ ఉల్వీ గారు మాత్రం మరో 3 సంవత్సరాలు జమాఅత్‌ను గూర్చి అధ్యాయణం చేసిన తరువాత 1935వ సంవత్సరములో అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. మృతురాలి భర్తగారు క్రీ॥ శే॥ మహ్మూద్ అహ్మద్ భట్టి గారికి మరియు కుమారుడు తాహిర్ మహ్మూద్

భట్టి గారికి దైవ మార్గంలో జైలుకు వెళ్ళు భాగ్యము లభించినది. మృతురాలి ఒక సోదరుడు నసీర్ అహ్మద్ ఉల్వీ గారిని 1991లో అహ్మదియ్యత్ వలన సింద్ ప్రాంతంలోని దౌడు గ్రామంలో హత్యచేయగా అమరుడైనారు. మృతురాలు వసియ్యత్ చేశారు. వారి జ్ఞాపకార్థం ముగ్గురు కుమార్తేలు, 7గురు కుమారులు ఉన్నారు. వారి కుమారులలో ఒకరు ఆబిద్ మహ్మూద్ భట్టి గారు జీవిత సమర్పితులు. మురబ్బి. జామిఅ అహ్మదియ్యకు ప్రిన్సిఫల్ మరియు తంజానియా జమాఅత్‌కు నాయిబ్ అమిర్‌గా కొనసాగుతున్నారు. వీరు ప్రచార క్షేత్రములో ఉండడం వలన వారి తల్లిగారి జనాజ నమాజ్‌లో పాల్గొనలేక పోయారు.

ఉన్‌చక్ జమాఅత్‌కు చెందిన మాజి సదర్ లజ్నా ఖయ్యూమ్ సాహిబా గారు ఇలా తెలిపారు. 15 సంవత్సరాల పాటు సదర్ లజ్నాగా సేవ చేయు భాగ్యం నాకు లభించింది. ఈ మధ్య కాలంలో నేను మృతురాలిలో అనేక విశిష్టతలను చూశాను. నమాజ్‌లు, ఉపవాసాల పట్ల నిబంధత. ప్రతి రోజు 5 పూటల నమాజ్‌లను శ్రద్ధతో సల్పడంను చూశాను. మహిళలకు మస్జిద్‌కు వచ్చి నమాజ్ సల్పుకునే అవకాశం ఉన్న అన్ని రోజులు క్రమం తప్పకుండా జుమా నమాజ్‌కు మస్జిద్‌కు వచ్చేవారు. ముందు వరుసలో కూర్చునేవారు. ప్రస్తుతం పాకిస్తాన్‌లో పరిస్థితుల దృష్ట్యా మహిళలకు జుమా నమాజ్ చదవడానికి, పండుగ నమాజ్ చదవడానికి మస్జిద్‌కు వెళ్ళుటకు అనుమతి లేదు. కావున వారందరు మన పరిస్థితులు ఎన్నడు చక్కబడుతాయి, మనం ఎన్నడు మస్జిద్‌కు వెళ్ళుతాము అని మహిళలు ఇంట్లో ఆందోళనతో వేచి చూస్తున్నారు. వారి కోసం కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా పాకిస్తాన్ ప్రజలను కరుణించుగాకా!. ప్రతి సమావేశంలో వీరు పాల్గొనేవారు. రమజాన్‌లో క్రమం తప్పకుండా మహిళలతో కలిసి తరావీహ్ నమాజ్ సల్పుటకు మస్జిద్‌కు వచ్చేవారు. తమ పిల్లలను మరియు వారి పిల్లల పిల్లలను ఎల్లప్పుడు మస్జిద్‌తో ముడిపడి ఉండేలా తీర్చిదిద్దారు. పిల్లలకు చాలా మంచి క్రమశిక్షణను నేర్పించారు. ఎల్లప్పుడు పిల్లలలో జమాఅత్ సేవాకార్యక్రమాల వైపు ఆసక్తిని పెంచుతూ ఉండేవారు.

మృతురాలి కుమారుడు ఖైసర్ మహ్మూద్ భట్టి గారు చందాలను చెల్లించు విషయంను గూర్చి ఈ విధముగా తెలిపారు. ఎల్లప్పుడు వారు తమ జేబు ఖర్చుల నుండి చందాను చెల్లించేవారు. వసియ్యత్ చందాను కూడ వారు కూడబెట్టిన డబ్బుల నుండే చెల్లించేవారు. ఆస్తి హక్కు (హిస్సా జాయిదాద్) చందాను మేము చెల్లిస్తాము అని పదే పదే అభ్యర్థించాము. కాని వారు మాత్రం నేను దేవుని మార్గంలో వసియ్యత్ చేశాను, కావున ఆయా చందాను చెల్లించడం కూడ నా బాధ్యతయే అని వారు తిరస్కరించేవారు. ధార్మిక పౌరుషం, రోషంను కల్గియుండేవారు. 1989లో గ్రామీణ జమాఅత్ పరిస్థితులు చాలా వరకు మెరుగుపడ్డాయి. ఆ సమయంలో శత్రువులు గ్రామంలో ఉన్నటు వంటి అహ్మదీయుల ఇండ్లకు నిప్పుపెట్టి జమాఅత్ మస్జిద్‌ను ఆక్రమించుకోవాలని ప్రయత్నించారు. అప్పుడు మృతురాలు తన భర్తను మరియు కుమారులను మీరు మస్జిద్‌ను కాపాడండి, నేను ఒక్కదానిని ఇంటి విషయం చూసుకుంటాను అని చెప్పి వారిని మస్జిద్‌కు పంపించింది. ఆ సమయంలో వారి భర్తను మరియు కుమారులను పోలీసులు అరెస్టు చేశారు. కాని పోలీసుల నుండి ఎలాంటి ఇబ్బంది ఎదురుకాలేదు. వారి కుమారుడు మరల ఇలా తెలిపాడు. తన భర్త మరియు పిల్లలు జమాఅత్‌తో నిలకడగా ఉండాలని రాత్రిళ్ళు ఏడుస్తూ మృతురాలు దుఆలు చేసేది. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, వారిని సత్కరించుగాకా!. వారి సత్కారములను వారి వారసులకు కొనసాగించు భాగ్యమును కల్గించుగాకా!.

తదుపరి ప్రస్తావన గౌ॥ మాస్టర్ సఅదత్ అహ్మద్ అష్రఫ్ గారిది. వీరు హజ్రత్ రెండవ ఖలీఫా రజియల్లాహు తాలా అన్‌హు గారి బాడిగార్డు అయినా గౌ॥ ఖుషీ ముహమ్మద్ సాహెబ్ గారి కుమారుడు. కొన్ని రోజుల క్రితం 80 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. జ్ఞాపకార్థం మృతుని భార్యతో పాటు, ముగ్గురు కుమారులు మరియు ముగ్గురు కుమార్తేలు ఉన్నారు. వారి కుమారుడు ఒకరు ఉస్మాన్ అహ్మద్ తాలిఅ సెరాలేవన్ జమాఅత్‌లో మురబ్బి సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. ప్రచార మైదానంలో ఉండడం వలన వారు తన తండ్రిగారి జనాజ నమాజ్‌లో పాల్గొనలేక పోయారు.

ఉస్మాన్ సాహెబ్ మురబ్బిగారు ఇలా వ్రాసారు. తండ్రిగారు వృత్తి పరంగా ఉపాధ్యాయులు. 1963లో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి పిలుపు మేరకు బషీర్ ఆబాద్ సింద్‌కు ప్రస్థానం చేసి వచ్చారు. ఈ క్రమంలో తాలిముల్ ఇస్లాం హైస్కూల్‌లో అరబి ఉపాధ్యాయుడిగా నియమించబడ్డారు. బషీర్ ఆబాద్ సింద్‌కు ప్రస్తానం చేయడానికి ముందు వీరు దారు ర్రహ్మాతు ఘరబీలో నివాసం ఉండేవారు. వీరికి హజ్రత్ మౌలాన గులాం రసూల్ రాజీఖీ సహాబ్ రజి గారితో చాలా సన్నిత సంబంధం ఉండేది. మరల ఇలా తెలిపారు మౌలానా రాజీఖీ రజి గారు నా తండ్రి గారిని తన దత్త పుత్రుడిగా పేర్కొనేవారు. వారి సృహదయం కారణంగా వారితో ప్రేమగా వ్యవహరించేవారు. మరల ఇలా వ్రాసారు. మౌల్వీ సాహెబ్ గారు మా తండ్రిగారితో ఇంటి పనులు కూడ చేయించుకునేవారు. మౌలానా రాజీఖి రజి గారిని ఎవరైన దుఆ చేయాలని బహుమానంగా నగదును ఇచ్చినచో వారు మా తండ్రిని పలిపించి ఆ నగదును దారుజ్జియాఫత్‌లో జమా చేసి రసీద్ తీసుకరమ్మని పంపించేవారు. చందాగా ఆ నగదును చెల్లించేవారు. మరల ఇలా తెలిపారు. వేసవి కాలంలో ఒకరోజు హజ్రత్ మౌలానా రాజీఖి సాహెబ్ రజి గారు మా ఇంటికి వచ్చి, తలుపులను కొట్టారు. మా తండ్రిగారు బయటికి వచ్చారు. ఇంత ఎండలో మీరు ఎందుకు వచ్చారు?, కబురు పంపినచో నేనే వచ్చేవాడిని కదా? అని మౌలానా సాహెబ్‌ను అడిగారు. అందుకు మౌలానా సాహెబ్ రజి గారు మా తండ్రితో ఇలా అన్నారు. ఒకవేళ నీకు నగదు అవసరం ఉన్నచో నాతో చెప్పవచ్చును కదా!. హజ్రత్ మౌలానా రాజీఖీ రజి గారు మరల ఇలా అన్నారు. అల్లాహ్ తాలా నన్ను ఈ విధముగా ఆదేశించాడు. సఅదత్‌కు నగదు అవసరం ఉన్నది. నీవు వెళ్ళి నగదు ఇచ్చిరమ్ము. కావున హజ్రత్ మౌలానా రాజీఖి రజి గారు జేబులో నుండి రూపాయలను తీసి, వాటిని మా తండ్రిగారికి ఇచ్చి వెళ్ళిపోయరారు. ఈ విధముగా వారికి కూడ అల్లాహ్ తాలాతో అనుబంధం కొనసాగుతుండేది. అందుకే అల్లాహ్ తాలా తన ఒక దాసుడి అవసరం మరొక దాసుడి మనస్సులో వేసి అతనికి సహాయంను అందించుము అని చెప్పాడు.

ఖిలాఫత్ పట్ల విధేయతను చూపు ప్రామాణికం కూడ అసూయ పడునట్లుగా ఉండేది. మురబ్బి గారు ఇలా తెలిపారు. కొంత కాలం క్రితం ఈ భవధీయుడు సెలువుపై వారిని కలవడానికి పాకిస్తాన్‌కు వెళ్ళాను. వారి ఆరోగ్యపరిస్థితిని చూసి నేను వారితో మీరు అనుమతించినచో నేను మరికొన్ని రోజులు సెలువులు తీసుకుంటాను అని అన్నాను. అందుకు వారు ఇకపై ఎన్నడు అలాంటి మాటలు మాట్లాడవద్దు, అలా ఎన్నడు ఆలోచించవద్దు. ఖలీఫా గారు నిన్ను ఒక పర్యవేక్షాధికారిగా నియమించారు. కావున చివరి క్షణాల వరకు జమాఅత్‌కు సేవ చేస్తూ, జమాఅత్‌ను కాపాడుటకు ప్రయత్నించుము అని వారించి చెప్పారు. అదే విధముగా సోదరసోదరీమణులతో మీరు ఎప్పుడు ప్రయాణించినా కూడ ప్రయాణంలో దరూద్ షరీఫ్‌ను మరియు లా హౌలా వ లా ఖువ్వత ఇల్లా బిల్లాహి ని పఠిస్తూ ఉండాలి అని సూచించేవారు.

వారు ఒక ఘటనను ముభష్షిర్ గోందాల్ సాహెబ్ గారిని ఆధారం చేసుకోని వ్రాసారు. ఆ సమయంలో వారు బిఎడ్ పరీక్షలు వ్రాస్తున్నారు. అరబి పేపరు చాలా కష్టముగా ఉండెను. పాఠ్యాంశములలో నుండే కాకుండా ఇతర ఆంశాలను గూర్చి కూడ ప్రశ్నించబడెను. మరల ఇలా తెలిపారు. మా తండ్రిగారు కొంత సమయం తరువాత అడిష్నల్ సమాధాన పత్రాన్ని తీసుకున్నారు. ఆపై వ్రాయడం ప్రారంభించారు. ఆ తరువాత మరల అడిష్నల్ పత్రాన్ని తీసుకోసాగారు. అలా తీసుకుంటూనే ఉన్నారు. అందుకు తోటి మిత్రులు వారితో " సమాధానం వ్రాయడం కోసం ఇచ్చిన పత్రాన్నే మేము నింపలేక పోతున్నాము, నీవు అంతగా ఏమి వ్రాస్తున్నావు?" అని అడిగారు. అందుకు వారు ఇలా సమాధానం ఇచ్చారు. నాకు వచ్చిన వరకు నేను వ్రాసాను. ఆ తరువాత నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఖసీదా (అరబి పద్యం) యా అయిన ఫైజిల్లాహి వల్ ఇర్ఫాని కి చెందిన 70 పద్యాలను వ్రాసాను. ఎవరు వాటిని చదివినా కూడ చివరికి వారికి ప్రచార సందేశం అంతుందుంది కదా!. నేను ఉత్తీర్ణుడిని అవుతానో లేదో తెలియదు. పరీక్ష పేపర్లు దిద్దేవారు నన్ను ఉత్తీర్ణుడిని చేస్తాడో లేదో తెలియదు. కాని అతడు ఈ పద్యాలను చదివినచో కనీసం ఈ పద్యాలను ఏ అహ్మదీయుడు వ్రాసాడు?. ఈ పద్యాలను ఎవరు రచించారు? అని అన్వేషిస్తాడు కదా!. తద్వారా ప్రచార మార్గం కూడ తెరుచు కుంటుంది కదా!. మొత్తానికి అల్లాహ్ తాలా కూడ అనుగ్రహించాడు. వారు పరీక్షలో ఉత్తీర్ణులైనారు. కేవలం ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణులైనారు. వారిలో మా తండ్రిగారు ఒకరు. మరల ఇలా తెలిపారు. ఇది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం మరియు ఖసీదా యొక్క శుభముల ఫలితమే.

రమజాన్ మాసపు ఉపవాసాలతో పాటు నవాఫిల్ ఉపవాసాలను కూడ ఎక్కువగా పాటించేవారు. ఖుర్ఆన్ మజీద్ పట్ల అభిమానం మరియు పారాయణం చేయాలనే ఉత్సాహం అధికముగా ఉండేది. ఎల్లప్పుడు ఖుర్ఆన్ కరీం యొక్క సూరాలను పఠిస్తూ ఉండేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఖసీదను కూడ పదే పదే చదువేవారు. వారు ఖసీదను చదువుతున్నప్పుడు వారి కన్నుల వెంట కన్నీరు కారుతుండేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకాలను పఠిస్తుండేవారు. అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సంఘటనలను వినిపించేవారు. ప్రత్యేకించి హజ్రత్ మౌలాన గులాం రసూలు రాజీఖి రజి గారి సంఘటనలను తమ శిష్యులకు తప్పకుండావినిపించేవారు. ఎంతో ఉత్సాహవంతమైన ప్రచార కర్త. ఏకాగ్రత కల్గిన వ్యక్తిత్వం గలవారు. జమాఅత్ కార్యక్రమాలలో ఎల్లప్పుడు ఉత్సాహంగా పాల్గొనేవారు. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, సత్కరించుగాకా! వారి స్థాయిని అంతస్థులను పెంచుగాకా!, వారి సంతానానికి కూడ ఆయా సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాదించుగాకా!. ఆమీన్.

**129 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

---

**సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 129వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2024 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించారు, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.**

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

# జుమా ప్రసంగము

ముస్లిం సైన్యం బనూ ముస్తలిక్ దగ్గరికి చేరుకున్నప్పుడు, ఆ సమయంలో, ముస్లింలు ఇంత దగ్గరికి చేరుకున్నారని వారికి తెలియదు కాబట్టి (ముస్లిం సైన్యం రాబోతోందని వారికి ఖచ్చితంగా తెలుసు) అసంఘటిత స్థితిలో ఇంకా సుఖంగా ఉన్నారు. ఇదే అంశాన్ని బుఖారీ ప్రస్తావించారు. అయితే, ముస్లిములు తమ పూర్వపు సన్నద్ధత ప్రకారం వచ్చినట్లు సమాచారం అందగానే, (వారు యుద్ధానికి సన్నాహాలు చేసినందున), వారు వెంటనే యుద్ధ శ్రేణిలో చేరి యుద్ధానికి సిద్ధమయ్యారు.

ఈ యుద్ధంలో హజ్రత్ హిషామ్ బిన్ సుబాబ రజి అనే సహచరుడు వీరమరణం పొందాడు. ఒక సహచరుడు మాత్రమే అమరుడయ్యాడు మరియు అది కూడా పొరపాటున జరిగింది. ఒక ముస్లిం చేతిలో అమరుడయ్యాడు. అతని పేరు హజ్రత్ హిషామ్ బిన్ సుబాబ. అన్సార్ల సహచరుడు హజ్రత్ ఔస్ రజి అతన్ని పొరపాటున విగ్రహారాధకుడిగా భావించి, చంపాడు.

ఈ యుద్ధంలో దేవదూతల మద్దతు గురించి ప్రస్తావించే కథనాలు ఉన్నాయి. ఉమ్ముల్-మోమినిన్ హజ్రత్ జువైరియా రజి ఇలా పేర్కొంటున్నారు, "మేము మురైసీలో ఉన్నప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మా వద్దకు వచ్చారు. 'ఇంత పెద్ద సైన్యం వచ్చిందని, దానిని ఎదుర్కొనే శక్తి తమకు లేదు' అని మా నాన్న చెప్పడం విన్నాను. నేను చాలా మంది వ్యక్తులను, ఆయుధాలను మరియు గుర్రాలను చూశాను, దానిని వర్ణించడానికి నాకు మాటలు లేవు.

హజ్రత్ జువైరియా రజి ఇలా పేర్కొన్నారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం రాకకు మూడు రోజుల ముందు, (హుజూర్ (స) బనూ ముస్తలిక్‌కు వెళుతున్నప్పుడు) యాస్రబ్ నుండి చంద్రుడు ఉద్భవించి నా ఒడిలో పడినట్లు నేను కలలో చూశాను. దైవ ప్రవక్త (స) వచ్చే వరకు నా కలను ఎవరితోనూ పంచుకోవడానికి నేను ఇష్టపడలేదు. మేము జైలులో ఉన్నప్పుడు, ఈ కల నెరవేరుతుందనే ఆశ నాకు కలిగింది.

"ఇబ్న్ ఉబైకి సంబంధించిన సంఘటన జరిగినప్పుడు, నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాను. ప్రవక్త (స) చెట్టు నీడ క్రింద కూర్చున్నారు మరియు ఎబిసీనియాకు చెందిన ఒక సేవకుడు హుజూర్ (స) వీపుపై మసాజ్ చేస్తున్నాడు. నేను అడిగాను, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! ,బహుశా మీకు వెన్ను నొప్పి ఉన్నట్లు ఉన్నది?'. అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం గత రాత్రి ఒంటె నన్ను పడవేసింది అని బదులిచ్చారు.

వచ్చే శుక్రవారం నుండి జల్సా సలానా యు.కే ప్రారంభం కానుంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ జల్సాను అన్ని విధాలుగా ఆశీర్వదించాలని దుఆలు చేయండి. అదే విధముగా స్వచ్ఛంద సేవకులందరూ ఉన్నత నైతికతను మరియు త్యాగం స్ఫూర్తితో వారి వారి విధులను నెరవేర్చేలా కూడ దుఆలు చేయండి.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 19 జులై 2024, ( 19 వఫా 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ. بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

గత ప్రసంగంలో, బనూ ముస్తలిక్ యుద్ధానికి సంబంధించిన ఘటనలు ప్రస్తావించబడ్డాయి. అహదీస్ మరియు చరిత్ర పుస్తకాలలో మరిన్ని వివరాలు ప్రస్తావించబడ్డాయి. ఈ యుద్ధానికి సంబంధించి, మహా ప్రవక్త (స) బను ముస్తలిక్‌పై దాడి చేసినప్పుడు, వారు కాపలాగా ఉన్నవారిని పట్టుకున్నారని సహీహ్ అల్-బుఖారీలో నమోదు చేయబడింది. వారు తమ పశువులకు నీటి చెలిమ వద్ద నీరు త్రాపించుచుండగా, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పోరాట యోధులను చంపమని మరియు పిల్లలను బంధించమని ఆదేశించారు. ఆ రోజునే జువైరియాహ్ ప్రవక్త వద్దకు వచ్చిన రోజు. ఈ సంఘటనను తనకు ఆ రోజు సైన్యంలో ఉన్నటు వంటి హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ తెల్పినట్లుగా కథకుడు పేర్కొన్నాడు.

**(సహీ బుఖారి, కితాబుల్ అతీఖ్ బాబ్ మిన్ మలక మినల్ అరబి రఖీకన్ హదీస్ 2541)**

బనూ ముస్తలిక్ యుద్ధం యొక్క వివరాలను వివరిస్తూ, జీవిత చరిత్రకారులు మరియు చరిత్రకారులు రెండు కథనాలను రికార్డ్ చేశారు, ఇది సహీ-బుఖారీ యొక్క కథనంలో యుద్ధం జరిగిన విధానంలో వైరుధ్యం ఉందని అభిప్రాయాన్ని ఇస్తుంది. ఎందుకంటే, సహీ-బుఖారీ యొక్క కథనం ముస్లింలు వారిని అకస్మాత్తుగా మరియు నిర్లక్ష్య సమయంలో పట్టుకొని దాడి చేశారని పేర్కొంది, అయితే అల్లామా ఇబ్న్ హజర్ సహీ-బుఖారీ యొక్క వ్యాఖ్యానాన్ని వ్రాసిన సమయంలో విరుద్ధమైన కథనాలు ఉన్నాయి. అల్లామా ఇబ్న్ హజర్ ఈ రెండు వృత్తాంతాలను ఇలా పేర్కొన్నాడు: "ముస్లిం సైన్యం అకస్మాత్తుగా చెలిమలోకి దిగి వారిని చుట్టుముట్టినప్పుడు, వారు కొద్దిసేపు తమ మైదానంలో నిలబడి, ఆ తర్వాత వారు వరుసలను ఏర్పరచుకుని పోరాడారు. ముస్లింలు విజయం సాధించారు మరియు బనూ ముస్తలిక్ ఓడిపోయారు.

**(ఫతహుల్ బారీ, సంపుటి 7, పేజీ 547, ఖదీమీ కుతుబ్ ఖానా కరాచి,)**

మరో మాటలో చెప్పాలంటే, ఇమామ్ బుఖారీ చెప్పినట్లుగా, ప్రారంభ దాడిలో బను ముస్తలిక్ పట్టించుకోలేదు. తదనంతరం, వారు తమ శ్రేణులను వరుస క్రమంలో ఏర్పరచుకున్నారు మరియు చరిత్రకారులు వ్రాసినట్లుగా రెండు సైన్యాల మధ్య యుద్ధం జరిగింది.

ఈ విషయాన్ని ఆధారం చేసుకొని హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి. ఎం.ఏ గారు సీరతు ఖాతమున్నబియ్యీన్ (స)లో సహీ-బుఖారీలో మరియు ఇతర చరిత్రకారులు పేర్కొన్న ఈ రెండు సంఘటనలను కూడా ఈ క్రింది విధంగా సమన్వయపరిచారు:

"సహీ-బుఖారీలో ఈ ఘజ్వా గురించి ఒక కథనం ఉంది, ఇక్కడ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బను ముస్తాలిక్‌పై వారి జంతువులకు నీరు త్రాపించుతున్న సమయంలో దాడి చేసిచేసినట్లుగా ఉంది. అయితే, ఎవరైనా ఆలోచిస్తే, ఈ కథనం చరిత్రకారుల కథనానికి విరుద్ధంగా లేదు. బదులుగా, ఈ రెండు కథనాలు రెండు వేర్వేరు సమయాలకు సంబంధించినవి. అంటే, ముస్లిం సైన్యం బనూ ముస్తలిక్ దగ్గరికి చేరుకున్నప్పుడు, ఆ సమయంలో, ముస్లింలు ఇంత దగ్గరికి చేరుకున్నారని వారికి తెలియదు కాబట్టి (ముస్లిం సైన్యం రాబోతోందని వారికి ఖచ్చితంగా తెలుసు) అసంఘటిత స్థితిలో ఇంకా సుఖంగా ఉన్నారు. ఇదే అంశాన్ని బుఖారీ ప్రస్తావించారు. అయితే, ముస్లిములు తమ పూర్వపు సన్నద్ధత ప్రకారం వచ్చినట్లు సమాచారం అందగానే, (వారు యుద్ధానికి సన్నాహాలు చేసినందున), వారు వెంటనే యుద్ధ శ్రేణిలో చేరి యుద్ధానికి సిద్ధమయ్యారు. చరిత్రకారులు ఈ రెండవ స్థితిని ప్రస్తావించారు. "అల్లామా ఇబ్న్ హజర్ మరియు ఇతర పరిశోధనా పండితులు ఈ రెండు విభిన్న వృత్తాంతాలను ఈ పద్ధతిలో పునరుద్ధరించారు మరియు ఈ విశదీకరణ సరైనదనిపిస్తుంది."

**(సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి. ఎం.ఏ పేజి 559)**

ఈ యుద్ధంలో హజ్రత్ హిషామ్ బిన్ సుబాబ రజి అనే సహచరుడు వీరమరణం పొందాడు. ఒక సహచరుడు మాత్రమే అమరుడయ్యాడు మరియు అది కూడా పొరపాటున జరిగింది. ఒక ముస్లిం చేతిలో అమరుడయ్యాడు. అతని పేరు హజ్రత్ హిషామ్ బిన్ సుబాబ. అన్సార్ల సహచరుడు హజ్రత్ ఔస్ రజి అతన్ని పొరపాటున విగ్రహారాధకుడిగా భావించి, చంపాడు. హజ్రత్ హిషామ్ రజి హజ్రత్ ఉబాదా బిన్ సబిత్ రజి తెగకు చెందినవాడు. హజ్రత్ హిషామ్ బిన్ సుబాబ రజి శత్రువును వెంబడించడం జరిగింది. అతను తిరిగి వస్తున్నప్పుడు, భయంకరమైన తుఫాను వీచింది, మరియు గాలి దుమ్ముతో నిండిపోయింది. ఈ పరిస్థితులలో, అతను అన్సారీ సహచరుడు హజ్రత్ ఔస్ రజిను ఎదురైనాడు. అయినప్పటికీ,

అతను అతనిని గుర్తించలేకపోయాడు మరియు అతను విగ్రహారాధకుడని భావించాడు, కాబట్టి అతను హిష్షామ్ రజిపై దాడి చేయగా వారు వీరమరణం పొందారు. హిషామ్ సోదరుడు, ఆ సమయంలో మక్కాలో నివసిస్తున్నాడు మరియు అతని పేరు మిఖైస్ బిన్ సుబాబ. అతడు మదీనాకు వచ్చి ఇస్లాం స్వీకరించాడు. అంతేకాకుండా, త్రుటిలో చంపబడిన తన సోదరుడి విషయంలో పరిహారంను అడిగాడు. దీని తరువాత, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఔస్ రజి నుండి హిష్షామ్ రజి సోదరుడు మిఖైస్ బిన్ సుబాబకు పరిహారం ఇప్పించారు. అయితే, డబ్బు తీసుకున్న తర్వాత, మిఖైస్ తన సోదరుడిని చంపినందుకు హజ్రత్ ఔస్ రజిను చంపి, ఖురైష్‌లకు తిరిగి వచ్చి మతభ్రష్టుడయ్యాడు. ఇలా ప్లాన్ చేసి వచ్చినట్లు తెలుస్తోంది. అరబ్ సంప్రదాయాలకు వ్యతిరేకంగా జరిగిన ఈ తిరుగుబాటు ప్రవర్తనకు ప్రతిస్పందిస్తూ, అనగా పరిహారం తీసుకున్నప్పటికీ అతనిని చంపడంను తీవ్ర అన్యాయముగా భావించిన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అన్యాయమైన హత్యకు ప్రతిఫలంగా అతన్ని చంపాలని తీర్పునిచ్చారు. తత్ఫలితంగా, మక్కాను జయించిన రోజున నుమైలాహ్ అనే సహచరుడు ముఖైస్‌ను చంపారు.

**(సిరత్ ఇబ్న్ హిషామ్, పేజి 248, ప్రచురణ దార్ అల్-మరిఫా, బీరూట్, 2000) (కితాబుల్-వఖాది, లిల్-మఘాజీ, సంపుటి 1, పేజి 407-408 'ఆలమ్ అల్-కుతుబ్, బీరూట్, 1984)**

ఈ యుద్ధంలో దేవదూతల మద్దతు గురించి ప్రస్తావించే కథనాలు ఉన్నాయి. ఉమ్ముల్-మోమినిన్ హజ్రత్ జువైరియా రజి ఇలా పేర్కొంటున్నారు, "మేము మురైసీలో ఉన్నప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మా వద్దకు వచ్చారు. 'ఇంత పెద్ద సైన్యం వచ్చిందని, దానిని ఎదుర్కొనే శక్తి తమకు లేదు' అని మా నాన్న చెప్పడం విన్నాను. నేను చాలా మంది వ్యక్తులను, ఆయుధాలను మరియు గుర్రాలను చూశాను, దానిని వర్ణించడానికి నాకు మాటలు లేవు. హజ్రత్ జువైరియా రజి మరల ఇలా కొనసాగిస్తున్నారు, "నేను ఇస్లాం స్వీకరించినప్పుడు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను వివాహం చేసుకున్నారు, మరియు మేము తిరిగి మదీనాకు వచ్చాము. అప్పుడు నేను ముస్లింలను చూశాను మరియు వారు యుద్ధ సమయంలో మొదట్లో గ్రహించినంత పెద్ద సంఖ్యలో లేరు. విగ్రహారాధకుల హృదయాలను అధిగమించడానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కలిగించే మహత్యం ఇదేనని నేను అర్థం చేసుకున్నాను. బను ముస్తలిక్‌లోని ఒక వ్యక్తి – తరువాత ముస్లిం అయ్యాడు – 'మేము అబ్లాక్ (అంటే, నలుపు మరియు తెలుపు) గుర్రాల మీద ఆశ్వధళంను స్వారీ చేయడం చూశాము. మేము వారిని ఇంతకు ముందు లేదా తర్వాత చూడలేదు."

**(సిరత్ ఎన్‌సైక్లోపీడియా, సంపుటి 7, దారుస్సలాం, రియాద్, పేజీలు. 164-165)**

యుద్ధ సంపదకు సంబంధించి ఇలా గలదు. యుద్ధ సంపదగా 2,000 ఒంటెలు, 5,000 మేకలు మరియు 200ల కుటుంబీకులు ఖైదీలు ఉన్నాయని వ్రాయబడింది. **(సుబులుల్-హుదా వర్రిషాద్ సంపుటి 4, దార్ అల్-కుతుబుల్ -ఇల్మియా, బీరూట్, పేజి. 346)**

700 మందికి పైగా బందీలుగా ఉన్నారని కొందరు చరిత్రకారులు రాశారు.

**(సిరతుల్ హలబియా, సంపుటి 2, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బీరూట్, పేజి 379)**

బందీలను పర్యవేక్షించడానికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బురైదా బిన్ హుసైబ్ రజిను నియమించారు. సంపదలు, ఆస్తులు, ఆయుధాలు అన్నీ అతనికి అప్పగించారు. జంతువులను కూడా అక్కడికి తీసుకొచ్చారు. తర్వాత వారిని పర్యవేక్షించేందుకు హుజూర్ (స) తన సేవకుడు హజ్రత్ శుక్రాన్ రజిను నియమించాడు. హజ్రత్ మహ్మియా బిన్ జజా రజిను యుద్ధ సంపదలోని 5వ భాగం మరియు ముస్లింల వాటాలపై పర్యవేక్షకుడిగా నియమించబడ్డారు. హుజూర్ (స) యుద్ధ సంపద మొత్తం నుండి 5వ భాగంను తీసుకున్నారు. ఖుమ్స్ అనగా అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం, అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స), దగ్గరి బంధువులు మరియు ముస్లింల వివిధ అవసరాల కోసం కేటాయించబడిన 1/5వ వంతు. బందీలు ప్రజల మధ్య పంపిణీ చేయబడ్డారు, అలాగే ఆస్తులు, జంతువులు, గొర్రెలు మరియు మేకలు కూడ పంపిణీ చేయబడ్డాయి.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు." (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

**(అల్-వఖాది, కితాబ్ అల్-మఘాజీ, సంపుటి 1, 'ఆలం అల్-కుతుబ్, బీరుట్, 1984, పేజి 410) (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 88)**

నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, హజ్రత్ జువైరియా రజి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వివాహం జరిగిన సంఘటన కూడా నమోదు చేయబడింది.

"బను ముస్తలిక్‌కు చెందిన బందీలుగా బంధించబడిన ఖైదీలలో ఈ తెగకు చెందిన నాయకుడు హరిస్ బిన్ అబీ జర్రార్ కుమార్తె బర్రా కూడా ఉన్నారు. వారి పేరును ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మార్చుతూ జువైరియా అని నామకరణం చేశారు. మురైసి యుద్ధంలో మరణించిన ముసాఫీ బిన్ సఫ్వాన్‌తో వారి వివాహం జరిగింది. ఆచారం ప్రకారం, ఈ ఖైదీలను ముస్లిం యోధుల మధ్య విభజించారు, మరియు ఈ విభాగం ప్రకారం, బర్రా బిన్త్ హరిస్ అన్సార్ సహచరుడైన సాబిత్ బిన్ కైస్ రజి యొక్క సంరక్షకత్వంలోకి వెళ్ళారు. ఆమె స్వేచ్ఛను పొందేందుకు, ఆమె సాబిత్ బిన్ కైస్ రజితో ముకతాబాత్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది, ముకతాబాత్ అనగా విమోచన క్రయధనంగా అమే ఒప్పందం ప్రకారం నగదు మొత్తాన్ని చెల్లిస్తే, ఆమె విడుదల చేయబడుతుంది. అనగా వారు ఆ మేరకు నగదును " అనగా నిర్ణయిత నగదు 9 ఔకియాల బంగారం. నగదు రూపంలో 360 దిర్హములు అవుతుంది. " చెల్లించినచో స్వతంత్రం పొందవచ్చును. ఈ ఒప్పందం తర్వాత, బర్రా తనకు తానుగా మహా ప్రవక్త (స) సన్నిధికి చేరుకోని మొత్తం వృత్తాంతాన్ని వివరించింది. ఆపై మహా ప్రవక్తతో తాను బాను ముస్తలిక్ అధిపతి కుమార్తెనని మరియు విమోచన క్రయధనంను చెల్లించడానికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి సహాయం కోరింది. ఆమె కథతో మహా ప్రవక్త (స) ఎంతగానో ప్రభావితులైనారు. బహుశా ఆమె ఒక ప్రసిద్ధ తెగకు చెందిన అధిపతి కుమార్తె కాబట్టి, ఆమెను వివాహం చేసుకున్నచో ఆ సంబంధం ద్వారా, ఆ తెగలో బోధన సులభతరం అవుతుందనే ఆలోచనతో, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమెను విడిపించి వివాహం చేసుకోవాలని భావించారు. అలాగే, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా ఒక ప్రతిపాదన పంపారు. అందుకు ఆమె అంగీకరించింది. ఆ తరువాత హుజూర్ (స) ఆమె విమోచన క్రయధనం చెల్లించి ఆమెను వివాహం చేసుకున్నారు. సహచరులు తమ ప్రవక్త (స) బనూ ముస్తలిక్ అధిపతి కుమార్తెకు వివాహ గౌరవాన్ని ప్రసాదించారని గమనించినప్పుడు, హుజూర్ (స) సతీమణి బంధువులను ఖైదీలుగా ఉండడం పవిత్ర ప్రవక్త(స)కు అగౌరవంగా భావించారు. ఈ పద్ధతిలో, వంద కుటుంబాలు, అంటే వందలాది మంది బందీలు, విమోచన క్రయధనం లేకుండా వెంటనే విడుదల చేయబడ్డారు. ఈ కారణంగానే జువైరియా రజి తన జాతి ప్రజలకు గొప్ప భాగ్యవంతురాలిగా నిలిచారు అని హజ్రత్ ఆయిషా రజి తెలిపారు. ఈ బంధం మరియు కరుణాత్మక వ్యవహారం ఫలితంగా, బను ముస్తలిక్ ప్రజలు ఇస్లాం సిద్ధాంతం ద్వారా చాలా త్వరగా ప్రభావితమయ్యారు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల పరిదిలోకి ప్రవేశించారు.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 570-571)**

హజ్రత్ జువైరియా రజి గారి తండ్రి, హజ్రత్ హరిస్ తన కుమార్తె కోసం విమోచన క్రయధనంతోఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చారని మరియు విమోచన క్రయధనం చెల్లించి, ఆమెను విడిపించిన తర్వాత, అతను స్వయంగా ఇస్లాం స్వీకరించాడని, ఆ తరువాత, ఆమె వివాహాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిపించారని మరొక కథనములో గలదు.

బను ముస్తలిక్ యుద్ధం నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరిగి వచ్చినప్పుడు, హజ్రత్ జువైరియా రజి తండ్రి హరిస్ బిన్ అబీ జర్రార్ తన కుమార్తె కోసం విమోచన క్రయధనం చెల్లించడానికి హుజూర్ (స) వద్దకు వచ్చారని సిరత్ ఇబ్న్ హిషామ్‌లో పేర్కొనబడింది. అతను 'అఖిక్' లోయకు చేరుకున్నప్పుడు, అతను తన కుమార్తె కోసం విమోచన క్రయధనంగా తెచ్చిన ఒంటెలలోని రెండు ఒంటెలను ప్రత్యేకంగా ఇష్టపడి, వాటిని 'అఖిక్ లోయలో ఒక ఇరుకైన మార్గంలో దాచాడు. ఆ తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం



వద్దకు చేరుకోని, “ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)!, మీరు నా కూతురిని బంధించారు. ఇది ఆమె విమోచన క్రయధనం అని అప్పగించారు.” అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని ఇలా అడిగారు, “అఖిఖ్ లోయలోని ఇరుకైన మార్గంలో నీవు దాచిన ఆ రెండు ఒంటెలు ఎక్కడ ఉన్నాయి?” అని అడిగారు. దీనితో చాలా ప్రభావితమైన హరిస్ “అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరని మరియు మీరు అల్లాహ్ యొక్క ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను” అని సమాధానమిచ్చాడు. అతను చెప్పాడు, “అల్లాహ్ ప్రమాణం! హరిస్ మరియు రెండు ఒంటెలు తప్ప మరెవరూ అక్కడ లేరు కాబట్టి ఈ విషయం అల్లాహ్ మాత్రమే మీకు తెలియజేసాడు.” ఈ కాలంలో, హరిస్ మరియు అతని ఇద్దరు కుమారులతో సహా అతని అనేక మంది వారి జాతి ప్రజలు ఇస్లాంను స్వీకరించారు.

**(సీరుతున్నబవియ్యతు, లిఇబ్న్ హిషామ్, పేజీలు. 673-674, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ జువైరియా రజి గారి సోదరుడు అబ్దుల్లా బిన్ హరిస్ తన జాతివారైన బాను ముస్తలిక్‌లను బంధీ నుండి విడిపించడానికి డబ్బును తీసుకువచ్చాడు. కాని అతను తన ఒంటెలను మరియు ఎబిసీనియాకు చెందిన ఒక సేవకుడిని సుదూర ప్రదేశంలో దాచిపెట్టాడు. ఆ తరువాత అబ్దుల్లా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లి ఖైదీలను విడుదల చేయమని అభ్యర్థించాడు. అందుకు దైవ ప్రవక్త (స) సరే మంచిది. కానీ విమోచన క్రయధనంగా ఏమి తెచ్చావు అని డిగారు. తాను ఏమీ తీసుకురాలేదని అబ్దుల్లా బదులిచ్చారు. అప్పుడు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాతో ఇలా అన్నారు. “ నీవు ఫలాన ప్రదేశంలో దాచిన చిన్న ఒంటె మరియు నల్ల రంగు సేవకుడు ఎక్కడ ఉన్నారు?” ఇది విన్న అబ్దుల్లా వెంటనే, “అల్లా ఒక్కడే మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను” అని ప్రకటించాడు. అతను విమోచన క్రయధనంగా తెచ్చిన సంపదను దాచిపెట్టినప్పుడు అతను ఒంటరిగా ఉన్నాడని మరియు తన గురించి దైవ ప్రవక్తకి తెలియజేయడానికి మరెవరూ తన కంటే ముందు రాలేదని అతను వివరించాడు. దీని తరువాత, అతను ఇస్లాంను స్వీకరించాడు.

**(అల్-ఇస్తిఅబ్ ఫి మారిఫా అల్-అషబ్, సంపుటి 3, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్, పేజి. 20)**

హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఈ సంఘటన గురించి సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో ఇలా వ్రాశారు:

“హజ్రత్ జువైరియా రజి గారి వివాహానికి సంబంధించిన మరొక కథనం ఇలా గలదు. ఆమె విడుదల కోసం ఆమె తండ్రి దైవ ప్రవక్త (స) సన్నిధికి హాజరైనప్పుడు, దైవ ప్రవక్త (స) గారి సానుభూతి కారణంగా అతను ముస్లిం అయ్యాడు. తరువాత, దైవ ప్రవక్త (స) నుండి (వివాహం) ప్రతిపాదన అందుకున్నప్పుడు, అతను సంతోషంగా మరియు ఆనంధముగా తన కుమార్తెను పవిత్ర ప్రవక్త(స)తో వివాహం జరిపించాడు. ”

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 571)**

హజ్రత్ జువైరియా రజి ఇలా పేర్కొన్నారు: “ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం రాకకు మూడు రోజుల ముందు, (హుజూర్ (స) బనూ ముస్తలిక్‌కు వెళుతున్నప్పుడు) యాస్రబ్ నుండి చంద్రుడు ఉద్భవించి నా ఒడిలో పడినట్లు నేను కలలో చూశాను. దైవ ప్రవక్త (స) వచ్చే వరకు నా కలను ఎవరితోనూ పంచుకోవడానికి నేను ఇష్టపడలేదు. మేము జైలులో ఉన్నప్పుడు, ఈ కల నెరవేరుతుందనే ఆశ నాకు కలిగింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను విడిపించి, నన్ను వివాహం చేసుకున్నప్పుడు, దేవుని ప్రమాణం! నేను నా ప్రజల స్వేచ్ఛ గురించి ఏమీ మాట్లాడకుండానే (అంటే, ఆమె తన ప్రజల తరపున వారిని విడుదల చేయమని అభ్యర్థించలేదు). ముస్లింలు వారిని స్వతంత్రంగా విడిపెట్టారు. నాకు దీని గురించి తెలియదు మరియు వారి స్వేచ్ఛ గురించి తరువాత ఒక బంధువు నుండి మాత్రమే తెలుసుకున్నాను, దానిపై నేను సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ప్రశంసించాను. **(సుబుల్ అల్-హుదా వర్రషద్, వాల్యూం. 4, దారుల్ కుతుబుల్-ఇల్మియా, బీరూట్, పేజి. 347)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జువైరియా రజితో తన వివాహానికి 400 దిర్హామ్‌లు కన్యాశుల్కంగా నిర్ణయించినట్లు ఇబ్న్ హిషామ్ పేర్కొన్నాడు.

**(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పేజి 674, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

మొత్తానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ యుద్ధం నుండి విజేయుడిగా, వీరుడిగా మదీనాకు తిరిగి వచ్చారు. ఈ విధముగా హుజూర్ (స) మొత్తం 28 రోజులు మదీనా నుండి బయట ఉన్నారు.


**(సబీలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పేజి 354, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

బనూ ముస్తలిక్ యుద్ధం నుండి తిరిగి వచ్చిన సమయంలో కపటవాదుల నాయకుడు అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులుల్ చేసిన తిరుగుబాటు మరియు బహిరంగ కపట వ్యక్తీకరణ కూడా చారిత్రక కథనాలలో పేర్కొనబడింది.

వివరాలను చూసినచో, బను ముస్తలిక్‌తో వివాదం ముగిసిన కూడ, ముస్లింలు మురైసీ బావి వద్దనే ఉన్నారు. కాని ఆ బావిలో చాలా తక్కువ నీరు ఉన్నది. వేసిన ప్రతీసారి బకెట్ సగం మాత్రమే నిండి వచ్చేది. ముహాజిరిన్ మరియు అన్సార్ల బృందం ఆ బావి వద్ద ఉన్న సమయంలో బను ఖజ్రాజ్ జాతికి చెందిన సినాన్ బిన్ వబర్ జుహానీనా బావి వద్దకు వచ్చాడు. సినాన్ బిన్ వబర్ జుహానీ నీటిని తోడేందుకు తన బకెట్‌ని బావిలోకి వేశాడు. అలాగే హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి సేవకుడు జహ్జ్జా బిన్ మసూద్ గిఫారీ కూడా నీటి కోసం బకెట్‌ని బావిలోకి వేశాడు. అందువలన సినాన్, జహ్జ్జా బకెట్లు ఢీకొన్నాయి. కొద్దిపాటి నీరు ఉండడంతో ఇద్దరికీ సరిపోలేదు. జహ్జ్జా సినాన్‌ను కొట్టాడు, దానిపై అతనికి రక్తస్రావం ప్రారంభమైంది. సినాన్ అన్సార్ల నుండి సహాయం కోసం పిలిచాడు మరియు జహ్జ్జా ముహాజిరిన్ నుండి సహాయం కోసం పిలిచాడు. ఒక కథనం ప్రకారం, అతను ఖురైష్‌లను పిలిచాడు. రెండు తెగల నుండి ఒక గుంపు వచ్చి తమ ఖడ్గాలను దూశారు. ఈ గొడవ దాదాపుగా అదుపు తప్పింది, కానీ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివ సల్లం వచ్చి ఆ గొడవను ముగించారు. అయినప్పటికీ, మరిన్ని వివరాలను కలిగి ఉన్న కొన్ని ఇతర కథనాలు ఉన్నాయి.

సహీబుఖారీ కథనం ప్రకారం ఈ గొడవకు కారణం. ముహాజిరిన్‌లలో ఒక వ్యక్తి ఒక అన్సారీ వ్యక్తిని వెనుక నుండి తన్నడమే. దీనిపై, అన్సారీ వ్యక్తి ఇలా అన్నాడు: “ఓ అన్సార్, వచ్చి నాకు సహాయం చేయండి.” అదేవిధంగా, ముహాజిర్ ఇలా పిలిచాడు: “ఓ ముహాజిరిన్, నా సహాయానికి రండి.” వారు పోరాడటానికి కారణం అన్సారీ మనిషి ఒంటెకు నీళ్ళు త్రాగుతున్న చెరువు కారణం. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చి ఇలా అన్నారు: “అజ్ఞాన యుగం నుండి వచ్చిన కేకలు నాకెందుకు వినిపిస్తున్నాయి? మీరు ఏమి చేస్తున్నారు? ఇవన్నీ మూర్ఖపు చర్యలు. ” ఈ సంఘటన మొత్తం హుజూర్ (స)కు తెలియజేయబడింది. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అన్నారు: “సౌభ్రాతృత్వానికి భంగం కలిగించే వాటన్నింటిని మీరు విడిచిపెట్టాలి. ప్రతి ఒక్కరు అణగారిన వారైనా, పీడితులైనా తమ సోదరుడికి సహాయం చేయడానికి ప్రయత్నించాలి. వారు అణచివేతదారులైతే, వారు అతనిని ఆపాలి మరియు వారు అణచివేతకు గురవుతుంటే, మీరు వారికి సహాయం చేయాలి. ”

ముహాజిరిన్ సమూహం హజ్రత్ ఉబాదా బిన్ సాబిత్ రజితో మాట్లాడింది మరియు అన్సార్ల బృందం సినాన్‌తో మాట్లాడింది, దానిపై అతను తన హక్కును వదులుకున్నాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వాక్కులన్నింటిని వారికి వినిపించినప్పుడు, వారికి నచ్చజెప్పినప్పుడు సినాన్ తన హక్కును వదులుకున్నాడు. అబ్దుల్లా బిన్ ఉబయ్ తన పది మంది కపట మిత్రులతో కలిసి కూర్చున్నాడు. హజ్రత్ జైద్ రజి బిన్ అర్కమ్ కూడా అక్కడ ఉన్నారు కానీ అతను చాలా చిన్నవాడు. కొన్ని కథనాల ప్రకారం, అతను ఇంకా కౌమారదశకు చేరుకోలేదు, అయితే ఇతరులు అతను కౌమరదశకు చేరుకున్నారని పేర్కొన్నారు. ఖురైష్‌లను పిలిచిన జహ్జ్జా కేకలు విన్న అబ్దుల్లా బిన్ ఉబయ్య ఆగ్రహానికి గురై ఇలా అన్నాడు: “దేవుని ప్రమాణం! ఇలాంటి రోజు నేను చూడలేదు. దేవుని ప్రమాణం! ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో అడుగు పెట్టిన క్షణం నుండి నేను ఈ విశ్వాసాన్ని అసహ్యించుకున్నాను. కానీ నా ప్రజలు నన్ను అధిగమించి ఇస్లాం






స్వీకరించారు. ఇప్పుడు ఖురైష్‌లు మనపై పాలకులుగా మారారు మరియు వారు ఇప్పుడు మన స్వంత పట్టణంలో మన కంటే ఎక్కువగా ఉన్నారు. వారు మా ఉపకారాలకు కృతఘ్నత చూపించారు. ఖురైష్‌ల ప్రజలు సామెతతో సమానంగా ఉంటారు (మరియు అతను ఒక అసభ్యకరమైన సారూప్యతను చెప్పాడు) 'నువ్వు కుక్కకు తినిపించు, మరియు అది పెద్దదయ్యాక తిరగబడి నిన్ను మ్రింగివేస్తుంది.'" అతను ఇంకా ఇలా అన్నాడు: " జహ్జ్ నుండి వచ్చిన కేకలను నేను వినడానికి ముందే నేను చనిపోతే బాగుండేది. వీటన్నింటికీ నేనే సాక్షిని, వీటిని నేను తట్టుకోలేక పోతున్నాను. అల్లాహ్ ప్రమాణం! మేము మదీనాకు చేరుకుంటే, మదీనాలోని అత్యంత గౌరవప్రదమైన వ్యక్తి అత్యంత అగౌరవంగా ఉన్నవారిని తరిమివేస్తాడు. ఆ తర్వాత, అక్కడ ఉండిపోయిన తన ప్రజల వైపు తిరిగి, అతను ఇలా అన్నాడు: "మీకు మీరే అన్యాయం చేసుకున్నారు. మీరు వారిని మీ పట్టణంలో ఉండడానికి అనుమతించారు మరియు ఇప్పుడు వారు ఇక్కడ స్థిరపడ్డారు. మీరు మీ స్వంత సంపదలో కొంత భాగాన్ని వారి కోసం కేటాయించారు మరియు ఇప్పుడు వారు సంపన్నులు అయ్యారు. దేవుని ప్రమాణం! ఇప్పుడైన మీరు మీ సహాయాన్ని ఆపితే వారు మీ ఊరు వదిలి వేరే చోట సెటిల్ అయిపోతారు. మీరు వారి కోసం ఇంత చేసినా ఈ వ్యక్తులు ముహాజిరిన్‌లు సంతృప్తి చెందడం లేదని, వారికి ఎన్ని ఉపకారాలు చేసినప్పటికీ వారు సంతోషించడం లేదని మరియు వారికి వసతి కల్పించడానికి మీరు మరణించుటకు సిద్ధమైనారని కూడా అతను వారిని ప్రేరేపించడానికి ప్రయత్నించాడు. అంతేగాకా మీరు వారి కోసం అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు చంపబడ్డారు మరియు మీరు వారి కోసం మీ పిల్లలను అనాథలుగా మార్చుకున్నారు. దీని కారణంగా, మీ సంఖ్య క్షీణించింది, వారి సంఖ్య పెరిగింది. హజ్రత్ జైద్ బిన్ అర్కమా రజి అబ్దుల్లా బిన్ ఉబయ్య "మదీనాకు చేరుకున్న తర్వాత అత్యంత గౌరవప్రదమైన వ్యక్తి అత్యంత అగౌరవప్రదమైన వ్యక్తిని బహిష్కరిస్తాడు" అని చెప్పడం విని, అతను వెంటనే లేచి ఇలా అన్నాడు, "మీ ప్రజలలో మీరు అత్యంత అమర్యాద మరియు నీచమైన వ్యక్తి మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దయగల వారు. దేవుని నుండి విజయం మరియు గౌరవం పొందబోతున్న వారు మరియు ముస్లింలచే మద్దతు ఇవ్వబడుతుంది. అని తమ విశ్వాస భావాన్ని ప్రదర్శించారు.

అందుకు ఇబ్నే ఉబయ్ ఇలా అన్నాడు. "నిశ్శబ్దంగా ఉండు, నేను దీన్ని కేవలం హాస్యాస్పదంగా చెప్పాను." నిజానికి అతను భయపడ్డాడు. ఇది విన్న తరువాత, జైద్ బిన్ అర్కమా రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. ఆ సమయంలో ముహాజిరిన్ మరియు అన్సార్ల బృందం దైవ ప్రవక్త సన్నిధి(స) లో కూర్చున్నది. జైద్ రజి ఇబ్న్ ఉబయ్ పలికిన ప్రతి మాటను వినిపించారు. బుఖారీ యొక్క కథనం ప్రకారం, జైద్ బిన్ అర్కమా రజి ఈ విషయాన్ని తన పిన్నాన్నతో చెప్పారు. వారి పిన్నాన్న ఆ విషయాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశారు. దైవ ప్రవక్త (స) వెంటనే జైద్‌రజిను పిలిచారు. జైద్ రజి చెప్పినది దైవ ప్రవక్త(స)కి నచ్చలేదు , కావున హుజూర్ (స) శుభప్రదమైన ముఖ వర్ణం మారిపోయింది. మహా ప్రవక్త (స) ఇలా అన్నారు: "ఓ యువకుడా! బహుశా నీకు ఇబ్న్ ఉబయ్య మీద కోపం వచ్చి ఉండవచ్చు." జైద్ రజి బదులిచ్చారు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! అల్లాహ్ ప్రమాణం!, అతను ఇలా చెప్పడం నేను విన్నాను. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అన్నారు, "బహుశా నీవు విన్నది తప్పుగా భావించి ఉండవచ్చు." జైద్ రజి బదులిచ్చారు, "ఓ అల్లాహ్ ప్రవక్త (స)! అల్లాహ్ ప్రమాణం! అలా కాదు. " దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "బహుశా ఈ విషయంలో మీకు కొంత గందరగోళం ఉండవచ్చు." జైద్ రజి మరోసారి ఇలా విన్నవించుకున్నారు. "ఓ అల్లాహ్ ప్రవక్తా (స) ! ఇది అలా కాదు." ఇబ్న్ ఉబయ్ యొక్క ఈ మాటలు సైన్యంలో వ్యాపించాయి మరియు ఇది వారి సంభాషణలలో ప్రధాన అంశంగా మారింది. మరోవైపు, అన్సార్ జైద్ రజిను మందలించడం మరియు తిట్టడం ప్రారంభించారు మరియు అతను తన సొంత ప్రజల అధినేతపై ఒక ఆరోపణ చేశాడని మరియు అతను చెప్పని ప్రకటనను అతనికి ఆపాదించాడని చెప్పాడు. జైద్ రజి పిన్నాన్న కూడా తన ఆందోళనను వ్యక్తం చేస్తూ, "ఏం ఆలోచిస్తున్నావు? మహా ప్రవక్త (స) మిమ్మల్ని అబద్ధాలకోరుగా భావించారు మరియు మీ పట్ల అసంతృప్తి చెందారు. జైద్ రజి బదులిచ్చారు, "అల్లాహ్ ప్రమాణం!, అతను చెప్పేది నేను సరిగ్గా విన్నాను. అల్లాహ్ ప్రమాణం!, ఖజ్రాజ్ ప్రజలలో నాకు అబ్దుల్లా బిన్ ఉబయ్ కంటే ప్రియమైన వారు ఎవరూ లేరు. ఒకవేళ నేను ఇలాంటి మాటలు నా స్వంత తండ్రి ద్వారా విన్నా కూడ నేను ఆ మాటలను అంటే అబ్దుల్లా బిన్ ఉబయ్ పలికినటు వంటి మాటలను ప్రవక్త (స)కు తెలియజేస్తాను. నేను ఎవరినీ పట్టించుకోను." అని సమాధానం ఇచ్చాడు. అతను చాలా బలమైన విశ్వాసం కలిగి ఉన్నాడు మరియు తన తండ్రి అలాంటి మాటలు చెప్పినా, అతను వాటిని దైవ ప్రవక్త (స)కి తెలియజేసేవాడని పేర్కొన్నాడు. "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దైవ ప్రవక్త(స)కు దైవవాణి పంపుతాడని మరియు నేను చెప్పినదానిని ధృవీకరిస్తాడని నేను ఆశిస్తున్నాను" అని అతను చెప్పాడు. జైద్ రజి ఈ పరిస్థితిపై చాలా విచారంగా ఉన్నాడు. మరియు ఇలా పేర్కొన్నాడు "ఈ పరిస్థితిలో నేను ఎన్నడూ బాధపడలేదు. నేను ఇంట్లోనే ఉండిపోయాను." ఇక్కడ, ఇల్లు అనేది వారు ఏర్పాటు చేసిన శిబిరాన్ని సూచిస్తుంది, మదీనాలో అతని అసలు ఇల్లు కాదు, ఎందుకంటే ఈ సంఘటన మొత్తం మదీనా బయట చోటు చేసుకున్నది. వారిని తప్పించుకునే క్రమంలో జైద్ రజి ఎవరి ముందుకు రాలేదు. తాను అబద్ధం మాట్లాడానని జనాలు చెబుతారని భయపడ్డాడు. మరోవైపు, అన్సార్‌లు దైవ ప్రవక్త యొక్క సూచనలను జైద్ రజికు తెలియజేసినప్పుడు మరియు జైద్ రజి ప్రతిస్పందనను హుజూర్ (స) విన్నప్పుడు, వారిలో కొందరు అక్కడి నుండి లేచి అబ్దుల్లా బిన్ ఉబయ్ వద్దకు వెళ్లి ఈ విషయాన్ని ఆయనకు తెలియజేశారు. ఔస్ బిన్ ఖౌలీ ఇలా పేర్కొన్నాడు, "ఓ అబూ హబాబ్ (ఇది అతని పేరు)బీ మీరు ఇలా మాట్లాడినట్లయితే, మహా ప్రవక్త (స) మీ కోసం క్షమాపణ కోరేలా వారిని అభ్యర్థించండి. నీవు పలికిన పలుకులను తిరస్కరించకుము. లేనిచో నీ గురించి దైవవాణి అవతరించి నీ అబద్ధాన్ని ప్రకటించవచ్చును. ఒకవేళ నీవు అలా మాట్లాడక పోయినా కూడ నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి రమ్ము. వారికి జరిగింది తెలియజేయుము. అలా మాట్లాడలేదని ప్రమాణం చేయండి. అప్పుడు అబ్దుల్లా బిన్ ఉబయ్ తాను అలాంటి మాటలు మాట్లాడలేదని ప్రమాణం చేశాడు. తరువాత ఇబ్నే ఉబయ్ ప్రవక్త (స) వద్దకు వెళ్ళాడు. అతనితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "ఓ ఇబ్న్ ఉబయ్యా! మీరు ఇలా మాట్లాడినచో, పశ్చాత్తాపం పొందండి. ' అందుకు అతడు ' జైద్ రజి చెప్పినవన్నీ అవాస్తవాలని పేర్కొంటూ ప్రమాణాలు చేయడం ప్రారంభించాడు.

మరొక కథనం ప్రకారం, అబ్దుల్లా బిన్ ఉబయ్ ఈ విషయం తెలుసుకున్నప్పుడు, అతను స్వయంగా దైవ ప్రవక్త వద్దకు వెళ్లి జైద్ రజి మీతో చెప్పినట్లుగా నేను ఏమి మాట్లాడలేదని అల్లాహ్ మీద ప్రమాణం చేసాడు. మూడవ కథనం ప్రకారం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా అబ్దుల్లా బిన్ ఉబయ్ మరియు అతని స్నేహితులను పిలిచారు మరియు వారందరూ అలా మాట్లాడలేదని ప్రమాణం చేశారు. దీనిపై, అక్కడ ఉన్న అన్సార్ సభ్యులు బహుశా చిన్న పిల్లవాడు పొరపాటు పడి ఉంటాడని మరియు ఇబ్న్ ఉబయ్ చెప్పినది సరిగ్గా వినకపోయి ఉండవచ్చునని పేర్కొన్నారు. అలా వారు ఇబ్నే ఉబయ్ పక్షంలో పలికారు. ఎందుకనగా ఇబ్న్ ఉబయ్ చాలా గౌరవప్రదమైన మరియు అతని ప్రజలలో ఉన్నతమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు . జైద్ రజి నిజం చెబుతున్నారని కొందరు భావించారు, మరికొందరు అతని గురించి చెడుగా భావించారు. జైద్ రజి చిన్న వయస్సులో ఉన్నప్పటికీ, అతను నిజమే చెబుతున్నాడని కొందరు అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనప్పటికీ, చాలా మంది పెద్దలు అతనిని తప్పుగా భావించారు.

హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఇలా వివరించారు. "ఇబ్న్ ఉబైకి సంబంధించిన సంఘటన జరిగినప్పుడు, నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాను. ప్రవక్త (స) చెట్టు నీడ క్రింద కూర్చున్నారు మరియు ఎబిసీనియాకు చెందిన ఒక సేవకుడు హుజూర్ (స) వీపుపై మసాజ్ చేస్తున్నాడు. నేను అడిగాను, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! ,బహుశా మీకు వెన్ను నొప్పి ఉన్నట్లు ఉన్నది?'. అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం గత రాత్రి ఒంటె నన్ను పడవేసింది అని బదులిచ్చారు.

ఆ మాటలన్ని అయిపోయిన తరువాత అసలు విషయానికి వచ్చారు. మరల ఇలా తెలిపారు. నేను ఈ విధముగా విన్నవించుకున్నాను. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! అబ్దుల్లా బిన్ ఉబయ్ యొక్క మెడను నరకడానికి నాకు అనుమతి ఇవ్వండి.' అతనిని చంపమని ఆదేశించండి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకవేళ నేను అనుచరులకు అతనిని

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

చంపమని ఆదేశించినచో వారు అతనినిచంపుతారు, కానీ మదీనాలో చాలా మంది దీనిని ఆమోదించరు. అందుకు నేను మరల ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! అలాగైనచో అతనిని చంపమని మీరు ముహమ్మద్ బిన్ మస్లమాను ఆదేశించండి. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. అలాగైనచో నేను నా సహచరులను చంపేస్తున్నాను అని ప్రజలు చెప్పుకుంటూ తిరుగుతారు కదా?. అప్పుడు నేను అలాగైనచో మీరు ప్రజలను ఇక్కడి నుండి బయలుదేరమని ఆదేశించండి! అని వేడుకున్నాను. అందుకు హుజూర్ (స) మంచిది అని అన్నారు.

మరొక కథనంలో ఇలా గలదు. హుజూర్ (స) స్వయంగా హజ్రత్ ఉమర్ రజి తో " ప్రజలను బయలుదేరమని ప్రకటించుము " అని అన్నారు. అది మిట్టమధ్యాహ్న సమయం. ఆ సమయంలో సాధారణముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణించరు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడా అబ్దుల్లా బిన్ ఉబయ్ అలా మాట్లాడి ఉంటాడు అని అనిపించింది. దానిని పూర్తి చేయడం కోసమే అనగా ఉబయ్ అన్నట్లుగా అగౌరవంగా ఉన్న వ్యక్తిని బహిష్కరిస్తానని అన్నాడు కదా! కావున పదండి, మదీనాకు వెళ్ళుదాం. మదీనాకు వెళ్ళిన తరువాత అతడు చేస్తాడో చూద్దాం అని భావించారు. ఏది ఏమైనప్పటికీ, హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. నేను బయలుదేరండి అని ప్రజలలో ప్రకటించాను. ఆ సమయంలో ఉష్ణోగ్రత అంతకంతకూ పెరిగిపోయింది. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు ప్రయాణం ప్రారంభించడం హుజూర్ (స) ఆచారం, అయినప్పటికీ, ఇబ్న్ ఉబయ్ గురించి వార్తలు వచ్చినప్పుడు, హుజూర్ (స) బయలుదేరారు. అందరి కంటే ముందుగా హుజూర్ (స)కు సాద్ బిన్ ఉబాదా రజి కలిసాడు. కొందరు ఉసేద్ బిన్ హుజైర్ అని పేర్కొన్నారు. వారు **అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వ రహ్మతుల్లాహి వబర్కాతహు** అని పలికారు. అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం **వ అలైక అస్సలాము వ రహ్మతుల్లాహి వబర్కాతహు** అని సమాధానమిచ్చారు. ఆ తరువాత వారు ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! మీరు ఒక సమయంలో మీ ప్రయాణాన్ని ప్రారంభించారు – ఈ వేడి మధ్య – ఇది మీ సాధారణ ప్రయాణానికి అనుగుణంగా లేదు కదా!. అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా జవాబిచ్చారు "నీ సహచరుడు మాట్లాడినది నువ్వు వినలేదా?" వారు "ఏ సహచరుడు?" అని అడిగారు. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు, "అబ్దుల్లా బిన్ ఉబయ్ మదీనాకు తిరిగి వచ్చిన తర్వాత, ఎక్కువ గౌరవప్రదమైన వ్యక్తి మదీనా నుండి అత్యంత గౌరవనీయమైన వ్యక్తిని తరిమివేస్తాడు అనే మాటలను." అప్పుడు వారు ఇలా సమాధానమిచ్చారు, "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఒకవేళ మీరు కోరుకున్నచో అతన్ని మదీనా నుండి తరిమివేయండి, ఎందుకంటే మీరు ప్రత్యేకించి గౌరవప్రదంగా ఉన్నప్పుడు అతను చాలా అవమానకరమైనవాడు. గౌరవం అల్లాకు, మీ కోసం మరియు విశ్వాసుల కోసం ప్రత్యేకించబడింది. " వారు ఇంకా ఇలా విన్నవించుకున్నారు, "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! అతని పట్ల సానుభూతి చూపండి. అల్లాహ్ ప్రమాణం! అతని ప్రజలు అతనికి నాయకుడిగా పట్టాభిషేకం చేయడానికి సిద్ధమవుతున్న సమయంలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మిమ్మల్ని మదీనాకు తీసుకువచ్చినాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మిమ్మలను మదీనాకు తీసుకువచ్చినందునే మీరు అతని నుండి అతని అతని నాయకత్వాన్ని లాక్కున్నారని భావిస్తున్నాడు.

**(సహీ బుఖారీ, కితాబ్ తఫ్సీరి ల్-ఖురాన్, హదీస్ 4904 మరియు 4905) (హుదాసారీ ముఖద్దమా ఫత్ అల్-బారి, ఖాదిమి కుతుబ్ ఖానా, కరాచీ, పేజి 468) (సిరత్ అల్-హలబియా, సంపుటి 2, పేజి 389, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేరూట్) (ఫతఉల్ బారి షరహ సహి బుఖారి సంపుటి 8, పేజి 645, మక్తబతుస్సలఫియ్యా)(సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 7, పేజి 182, దారుస్సలామ్ రియాజ్)(సబీలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పేజి 348-350, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్)(సబీలుల్ హుదా (అనువాదం) సంపుటి 4, పేజి 782, జవారియా పబ్లిషర్ లాహొర్) (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హిష్షామ్, పేజి 670-671, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్)**

మొత్తానికి జైద్ రజి నిజం చెబుతున్నాడని మరియు అబ్దుల్లా అబద్ధం చెబుతున్నాడని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశ్వసించారు. అయితే, ఆ సమయంలో, హుజూర్ (స) వివేకంతో మౌనంగా ఉండి, "మనం మదీనాకు వెళ్లి, ఎవరు అగౌరవంగా ఉన్నారో, ఎవరు గౌరవనీయుడో వెలికితీద్దాం" అని అన్నారు. అంతిమంగా, అబ్దుల్లా బిన్ ఉబయ్ ఇలాంటి మాటలు మాట్లాడినందుకు తప్పు చేసినట్లు నిర్ధారించబడింది. దీనిపై హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి గారు రాసిన వివరాలను కూడా తదుపరి జుమా ప్రసంగాలలో ప్రస్తావిస్తాను.

వచ్చే శుక్రవారం నుండి జల్సా సలానా యు.కే ప్రారంభం కానుంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ జల్సాను అన్ని విధాలుగా ఆశీర్వదించాలని దుఆలు చేయండి. అదే విధముగా స్వచ్ఛంద సేవకులందరూ ఉన్నత నైతికతను మరియు త్యాగం స్ఫూర్తితో వారి వారి విధులను నెరవేర్చేలా కూడ దుఆలు చేయండి. ఇక్కడికి వచ్చిన అతిథులను కూడా తన రక్షణలో కాపాడును గాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇక్కడ ప్రయాణిస్తున్న వారందరినీ, ప్రయాణానికి సిద్ధమవుతున్న వారినీ మరియు త్వరలో చేరుకునే వారందరినీ కరుణించుగాకా!. వారందరిని సురక్షితముగా తీసుకవచ్చును గాకా!.

ఇప్పుడు నేను మృతుల విశిష్టతలను ప్రస్తావించుతాను వారి జనాజ నమాజ్‌ను కూడ చదివించుతాను. మొదటి ప్రస్తావన దక్షిణ భారతదేశ విభాగంలో నజీర్ దావత్ ఇల్లాల్లాగా పనిచేస్తున్న హమీద్ కౌసర్ సాహిబ్ భార్య సలీమా బానో సాహిబా గారిది. ఆమె ఇటీవల మరణించింది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతురాలు వసియ్యత్ చేశారు. ముహమ్మద్ హమీద్ కౌసర్ సాహిబ్ ఇలా వ్రాశాడు, "ఆమె జమ్మూ కాశ్మీర్‌లోని భాదేర్వాకు చెందిన దివంగత అబ్దుల్ ఘనీ సాహిబ్ గారి కుమార్తె, అబ్దుల్ ఘనీ గారు 1935లో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ సాహిబ్ ద్వారా బైఅత్ చేశారు. భారతదేశ విభజన జరిగే వరకు, అతను ప్రతి సంవత్సరం కొంత దూరం పర్వత మార్గంలో మరి కొంత దూరం మంచు మార్గంలో కాలినడకన నడిచి ఆ తరువాత మిగిలిన ప్రయాణాన్ని గుర్రపు బండిలో కొనసాగించి జల్సా సాలాన ఖాదియాన్‌లో పాల్గొనేవారు. చాలా ఉత్సాహ వంతులు మరియు అతను హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి గారి ప్రసంగాలను వినేవారు. మరల వారు తన భార్య గురించి ఇలా వ్రాశాడు: "జీవిత-భక్తులుగా మేము పొందిన భత్యం చాలా తక్కువగా ఉండేది. చాలా పొదుపుగా ఖర్చు చేసేది. అయినప్పటికీ, ఆమె ఎల్లప్పుడూ తన పరిధిలో సంతృప్తిగా ఉండేది. ఆమె అతిథులకు కూడా ఆతిథ్యం ఇచ్చేది. అంతేగాకుండా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ తక్కువ భత్యంలో అసాధారణ శుభములను కల్పించేవాడని చెబుతుండేది. ఆమె తన వద్ద ఉన్న దానితో సంతృప్తి గా ఉండేది. ఎప్పుడూ ఫిర్యాదు చేయలేదు. ఒక్కోసారి ఫిర్యాదు చేసే వారికి ఇదో గుణపాఠం. కౌసర్ సాహిబ్ ఇంకా ఇలా వ్రాశాడు, "నేను శ్రీనగర్ నుండి నా మొదటి పోస్టింగ్ నుండి ముంబైకి బదిలీ అయ్యాను మరియు ఆమె అక్కడ లజ్నా ఇమా ఉల్లాహ్ అధ్యక్షురాలిగా పనిచేసింది. ఆ తర్వాత నన్ను కబాబీర్‌కి బదిలీ చేశారు. అక్కడికి వెళ్ళిన తర్వాత, ఆమె అరబిక్ నేర్చుకోవడం కష్టమని, అందువల్ల ఆమె సంభాషణ యొక్క ప్రాథమికాలను నేర్చుకుంటానని చెప్పింది. ఆమె చాలా వేగంగా భాషను నేర్చుకున్నది. మహిళల విద్య మరియు నైతిక శిక్షణలో కీలక పాత్ర పోషించింది. 1986 నుండి 1997 వరకు 11 సంవత్సరాలు, ఆమె కబాబీర్‌లోని లజ్నా ఇమాయిల్లా అధ్యక్షురాలిగా పనిచేశారు. ఆమె అక్కడ లజ్నా ఇమాయిల్లా సంస్థను నిర్వహించింది. ఆమె వార్షిక ఇజ్తేమాను కూడా ప్రారంభించింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబేహ్ రహ్మ గారు కూడా ఆమెను ప్రశంసించారు. కబాబీర్‌లో మహిళా సంఘం యొక్క వార్షిక ఇజ్తేమా జరుగుతోందని (అప్పట్లో ఇజ్తేమా' జరుగుతోంది) మరియు ఇది వారి ఐదవ ఇజ్తేమా' అని చెప్పారు. భారతదేశంలోని కాశ్మీర్‌కు చెందిన ఒక మహిళ మినహా కబాబీర్‌లోని మహిళా సంఘం మొత్తం అరబ్ మహిళలను కలిగి ఉందని, అయితే, ఆమె కూడా అరబ్బుల మాదిరిగానే మారిందని హుజూర్ రహ్మగారు అన్నారు. ఆమె వారిలో ఒకరిగా మారింది మరియు వారికి నైతిక శిక్షణను నేర్పించింది. అతను ఇంకా ఇలా పేర్కొన్నాడు, "తర్వాత, 1998 లో, నేను భారతదేశానికి తిరిగి వచ్చాను. ఆమె కూడ నాతో తిరిగి వచ్చింది. ఆమె ఆరోగ్యంగా మరియు నడుచుటకు అనుకూల పరిస్థితులు ఉన్నంత వరకు, ఆమె దాదాపు ప్రతిరోజూ బైత్-ఉద్-దువా, మస్జిద్ ముబారక్, బైత్ అల్-జిక్ర్ మరియు బహిష్తి మక్బరాకు వెళ్లి ప్రార్థనలు చేసేది.

కబాబీర్‌లోని జమాత్ జాతీయ అధ్యక్షుడు షరీఫ్ ఒదేహ్ సాహిబ్ ఇలా వ్రాశారు, "ఆమె లజ్నా ఇమాయిల్లాకు మొదటి అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. వరుసగా ఆరు సంవత్సరాలు, ఆమె ఈ హోదాలో పనిచేసింది (ఆమె భర్త ఎక్కువ కాలాన్ని పేర్కొన్నాడు, అయితే ఇక్కడ, ఆరు సంవత్సరాలు ప్రస్తావించబడింది). అయినప్పటికీ, ఆమె అక్కడ ఉన్నంత కాలం ఆమె ఈ హోదాలో పనిచేసింది). వివిధ ధార్మికపరమైన ఉపన్యాసాలు మరియు కార్యక్రమాల ద్వారా, ఆమె మహిళల నైతిక శిక్షణ మరియు విద్యలో కీలక పాత్ర పోషించింది. మృతురాలు తన సద్గుణాలతో మరియు అద్భుతమైన నైతికతతో కబాబీర్ జమాఅత్‌తో సత్సంబంధాలను విజయవంతంగా ఏర్పరచుకోవడానికి మార్గం సుగమం చేసింది. ఆమె త్వరగా అరబిక్‌లో సంభాషించడం నేర్చుకుంది మరియు ఆమె అక్కడ ఉన్న సమాజంలోని యువతలో ఒకరిగా కలిసిపోయింది. మరల వారు ఇలా అన్నారు. "గత ఇరవై సంవత్సరాలుగా, అనగా ఆమె ఖదియన్‌కు తిరిగి వెళ్ళినప్పటి నుండి ఆమె మరణం వరకు, ఆమె కబాబీర్ మహిళలతో సంబంధాలు కొనసాగించింది. కబాబీర్‌లో ఉన్నప్పుడు, ఆమె హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథులను బాగుగా చూసుకునేది. ఆమె ప్రత్యేకంగా ఆతిథ్యమిచ్చింది. ఆమె జమాత్ సెంటర్ పరిశుభ్రతపై కూడా దృష్టి సారించింది. వారి జ్ఞాపకార్థం ఒక కుమార్తే మరియు ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి కుమారుడు ఒకరు మురబ్బి సిల్‌సిలా. వారి పేరు అతావుల్ మజీద్ ముబష్షిర్ కౌసర్. వీరు యు.కేలోని ఎం.టి.ఏ ఆరబియాలో సేవలందిస్తున్నారు. కుమార్తే ముష్రా కౌసర్ హోలాండ్‌లో డాక్టర్ అయమన్ ఔదా

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9. Thursday, 05 DEC 2024 Issue No - 49.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

గారి భార్యగా ఉన్నారు. లజ్నా ఇమాఉల్లాహ్ హాలాండ్‌లోని జాతీయ కార్యవర్గములో మానవసేవా కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. చిన్న కుమారుడు షరీఫ్ కౌసర్ ఖాదియాన్‌లో నాయిబ్ సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యగా కొనసాగు చున్నారు. మురబ్బి కూడ. అదే విధముగా ఎడిష్నల్ ఇంచార్జ్ సమీ మరియు బసరీ శాఖలో పని చేస్తున్నారు. అల్లాహ్ తాలా మృతురాలిని కరుణించుగాకా!, సత్కరించుగాకా!. వారి సత్కార్యములను వారి సంతానం కొనసాగించునట్లు చేయుగాకా!.

రెండవ ప్రస్తావన లాహెూర్‌కు చెందిన నూరుల్ హక్ మజర్ సాహిబ్ గారిది. వీరు టాంజానియాలో మిషనరీగా సేవలందిస్తున్న రాగీబ్ జియావుల్ హక్ సాహిబ్ గారి తండ్రి. ఆయన ఇటీవలే మరణించారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు.

రాఘీబ్ జియావుల్ హక్ సాహిబ్ ఇలా వ్రాశాడు, "అహ్మదీయత్ తన తాత మున్షీ ముహమ్మద్ దిన్ సాహిబ్ ద్వారా అతని కుటుంబానికి చేరుకున్నది. మున్షీ ముహమ్మద్ దీన్ గారు 905లో తన పిన్నానితో కలిసి బైఅత్ చేయాలనే ఉత్సాహంతో ఖాదియన్‌కు వెళ్ళారు. వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఇమామత్‌లో నమాజ్ చేయు భాగ్యము కూడ లభించింది. బైఅత్ చేస్తానని అభ్యర్థించాడు, కాని హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు అనారోగ్యంతో ఉన్నారని ప్రకటించబడింది మరియు ఆ రోజు బైఅత్ చేయలేదు. ఆ విధంగా, అతను తిరిగి వచ్చాడు మరియు తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి చేతిలో బైఅత్ చేశాడు. 1974లో మృతులు నూరుల్ హఖ్ గారు అద్దె ఇంటిలో నివసించేవాడు. ప్రత్యర్థులు ఇంటికి నిప్పంటించారు, దీని ఫలితంగా ఇంట్లో ఉన్నవన్నీ కాలిపోయాయి. ఎవరూ అతనికి ఆశ్రయం ఇవ్వలేదు. అప్పుడు ఒక అహ్మదీ అతనికి తన ఇంటిలో ఆశ్రయం ఇచ్చాడు. రాఘిబ్ గారు ఇలా తెలిపారు, "మా నాన్న ఆ చిన్న ఇంటిలో ఓర్పు మరియు కృతజ్ఞతతో జీవనం కొనసాగించారు. అతను ఎప్పుడూ ఫిర్యాదు చేయలేదని, తన వద్ద ఉన్నదంతా కాలిపోయిందని విలపించలేదు. కొంత సమయం తరువాత, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తనకు స్వంత ఇంటిని నిర్మించుకునేలా చేసాడు మరియు 1974లో అతను చేసిన త్యాగాలకు ప్రతిఫలంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తనకు ఇవన్నీ ఇచ్చాడని అతను ఎప్పుడూ చెబుతుండేవాడు.

1974లో, అహ్మదీయేతరులు మసీదుపై దాడి చేసినప్పుడు అతను మొఘల్‌పురాలోని మసీదు వద్ద భద్రతా విధుల్లో ఉన్నాడు. వారు అతని తలపై ఇనుప రాడ్‌తో కొట్టారు, ఫలితముగా అతనికి గాయమైంది మరియు ఈ మచ్చ అతని జీవితాంతం అతని తలపై ఉండిపోయింది. రాఘిబ్ గారు ఇలా అన్నారు. "నా తండ్రి తహజ్జుద్ నమాజ్‌లో అభ్యర్థించడాన్ని నేను ఎప్పుడూ చూస్తుండేవాడిని. నమాజ్‌ల విషయంలో చాలా జాగ్రతగా ఉండేవారు. వారి ఇల్లుయే నమాజ్ సెంటర్. అతను రోజువారీ 5 నమాజ్‌లను చదువించేవారు. అతను ఇంట్లో ప్రతి ఒక్కరికీ పవిత్ర ఖురాన్ పఠించమని మరియు నమాజ్‌లు చేయాలని కుటుంబ సభ్యులను పదే పదే ప్రోత్సహించేవారు. . మరల ఇలా తెలిపారు. "ఒకసారి స్థానిక పట్టణానికి చెందిన మౌల్వీ అహ్మదీయులకు వేరే ఖురాన్ ఉందని మరియు వారు వేర్వేరుగా ప్రార్థనలు చేస్తారని ప్రసంగించారు." "ఆ సమయంలో మా పొరుగువారిలో ఉన్న అహ్మదీయేతరుడు ఒకరు మసీదులో కూర్చున్నారు మరియు అతను లేచి నిలబడి ఇలా అన్నాడు.'మౌల్వీ సాహిబ్, మా వీధిలో ఒకే ఒక ఇంటి నుండి ఖురాన్ శబ్దం వస్తుంది. పఠించడం వినబడుతుంది మరియు అది నూరుల్ హక్ ఇల్లు. మనం చదివే ఖురాన్‌నే ఆయన కూడా పఠిస్తారు." ఈ రోజుల్లో, మౌల్వీలు చాలా భయపడుతున్నారు, ఇలా ఎవరూ చెప్పలేరు. ఏది ఏమైనప్పటికీ, మృతుడు తన పట్టణంలో గౌరవనీయమైన పెద్దగా పేరుపొందాడు. అతని చివరి అనారోగ్యం సమయంలో, అహ్మదీయత్ వ్యతిరేకులు కూడా అతను ఎలా ఉన్నారో చూడటానికి అతనిని సందర్శించారు. అతను చాలా ఉదారంగా మరియు పేదల పట్ల శ్రద్ధ వహించేవాడు. ఎవరికీ చెప్పకుండానే అవసరమైన వారికి రేషన్ పంపేవాడు. ఆయనకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అతని కుమార్తెలలో ఒకరైన అమాతుల్ మతీన్, అలీమ్ మహమూద్ సాహిబ్ భార్య, అతను ఒక మిషనరీ మరియు ఘనాలో ఉండటం వల్ల, ఆమె అంత్యక్రియలకు హాజరు కాలేదు లేదా అతను మరణించే సమయంలో ఆమె అక్కడ లేదు. అతని కుమారుడు, రాఘిబ్ జియావుల్ హక్, తాంజానియాలో మిషనరీగా పనిచేస్తున్నాడు మరియు సేవా రంగంలో ఉన్నందున, అతను తన తండ్రి అంత్యక్రియలలో పాల్గొనలేకపోయాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతుడిని కరుణించుగాకా!, సత్కరించుగాకా!. కుటుంబీలందరికి సహనం మరియు ఓర్పును ప్రసాదించుగాకా!.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

తదుపరి ప్రస్తావన రబ్వాకు చెందిన దివంగత ముహమ్మద్ షఫీ సాహిబ్ భార్య అమాతుల్ హఫీజ్ నిఘత్ సాహిబా గారిది. ఆమె కూడా ఇటీవల మరణించింది. మృతురాలు వసియ్యత్ చేసింది. ఆమె జర్మనీలో మిషనరీగా పనిచేస్తున్న ముబారక్ తన్వీర్ సాహిబ్ గారి అత్తగారు. ఆమె కుమార్తె అమాతుల్ జమీల్ గజాలా లజ్నా ఇమాఉల్లాహ్ జర్మనీ జాతీయ ఉపాధ్యక్షురాలు. అమాతుల్ జమీల్ సాహిబా ఇలా వ్రాశారు, "మా అమ్మ ఉపవాసాలు మరియు నమాజ్‌లను క్రమం తప్పకుండా కొనసాగించేవారు. ఆమె ఉన్నతమైన లక్షణాలను కలిగి ఉన్నారు. మరియు పవిత్రమైన వ్యక్తి. ఎప్పుడైనా ఎవరైనా ఆమెను దుఆల కోసం అభ్యర్థించినట్లయితే, ఆమె వారికోసం దుఆ చేయడం తప్పనిసరి అని భావిస్తుంది మరియు మరియు ఆమె మనస్ఫూర్తిగా , పూర్తి శ్రద్ధతో దుఆలు చేయడం ప్రారంభిస్తుంది. ఆమె ఖిలాఫత్ పట్ల విపరీతమైన విధేయతను కలిగి ఉండేది. మరియు ఆమె తన పిల్లలకు కూడా అదే నేర్పింది. ఆమె జమాత్‌కు సేవ చేయడంలో ముందంజలో ఉండేది. ధార్మిక సేవ చేయడంలోనే నిజమైన విలువ ఉందని ఆమె ఆచరణాత్మకంగా మాకు బోధించారు. ఆమె వివిధ హెూదాల్లో లజ్నా ఇమాయిల్లాకు సేవలందించారు. ఆమెకు ధార్మిక ప్రచారం చేయడం పట్ల మక్కువ ఉండేది. అంత వ్యతిరేకత లేనప్పుడు ధార్మిక ప్రచారం చేయడానికి ఆమె సుదూర ప్రాంతాలకు నడిచి వెళ్ళేవారు. తబ్లీగ్ చేయడానికి అనుమతి ఉండేది. అలా చేసినందుకు వ్యాజ్యాలు దాఖలు కాని సమయంలో ఆమె ప్రచారం కొనసాగించింది. ఆమె వైద్య శిబిరాలు నిర్వహించి హెూమియోపతి మందులను పంపిణీ చేసింది. ఆమె ప్రయత్నాల ద్వారా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దాదాపు 50 మందిని బైఅత్ చేయడానికి వీలు కల్పించాడు, మరో మాటలో చెప్పాలంటే, ఆమె ప్రయత్నాల ద్వారా ప్రజలు జమాత్‌లో చేరారు. ప్రాపంచిక ప్రమాణాల ప్రకారం ఆమె పెద్దగా చదువుకోకపోయినప్పటికీ, ఆమెకు జ్ఞానాన్ని పొందాలనే మక్కువ ఉండేది. ఆమె మతపరమైన పుస్తకాలు చదువుతుండేది మరియు జ్ఞానవంతమైన సంభాషణలు చేయగలదు మరియు ఆమె ప్రతి ఒక్కరితో వారి స్వంత అవగాహన స్థాయికి అనుగుణంగా మాట్లాడుతుండేది. ఆమె ఎప్పుడూ అవసరంలో ఉన్న వ్యక్తిని తన ఇంటి నుండి ఖాళీ చేతులతో వదిలి వెళ్ళనివ్వదు. ఇతరులపై ఆధారపడడం కంటే జీవనోపాధి కోసం ప్రయత్నించాలని ఆమె ఎల్లప్పుడూ మహిళలకు సలహా ఇచ్చింది. ఆమె చాలా మంది నిరుపేద బాలికలను తన ఇంటిలో పెంచింది. మరియు వారికి చదువును చెప్పించింది మరియు వారి వివాహాల ఖర్చులను కూడా సంతోషంగా భరించింది. ఆమె ఎల్లప్పుడూ వారితో చాలా దయతో వ్యవహరించింది.

గజాలా సాహిబా ఇలా తెలిపారు, "నేను ఆమెను కలవడానికి వెళ్ళినప్పుడు, ఆమె ఇలా చెప్పింది, 'నువ్వు జీవిత సమర్పితురాలివి, అందుకే నేను నిన్ను ఆపను. మీ సెలవు పూర్తయిన తర్వాత మీరు తిరిగి వెళ్ళండి అని అన్నారు.' ఆమె అనారోగ్యం తీవ్రంగా ఉన్నప్పుడు నేను మా సోదరుడికి ఫోన్ చేయాలని కూడా అనుకున్నాను. అయితే, మా తల్లిగారు 'లేదు, అతను జీవిత–సమర్పితుడు అతన్ని వదిలేయండి. అని అన్నారు. " ఆమెకు ఇద్దరు కుమారులు మరియు ఇద్దరు కుమార్తెలు మరియు చాలా మంది మనువళ్ళు, మనవరాళ్లు ఉన్నారు, వీరంతా జమాత్‌కు ఏదో ఒక విధంగా సేవ చేస్తున్నారు. ఆమె తన ఇంటిలో చాలా ధర్మబద్ధమైన వాతావరణాన్ని సృష్టించింది. అల్లాహ్ అనుగ్రహంతో ఆమె ఇద్దరు కోడల్లు జమాత్‌కు సేవ చేస్తున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆమెకు కరుణించుగాకా!, ఆమెను సత్కరించుగాకా!. ఆమే సత్కార్యములను ఆమే వారసులకు కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz